# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వర్‌రెడ్డి | బుధవారం 11 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 314/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఇక ప్రభుత్వ బడుల్లో పనిచేసే టీచర్లకు దబిడిదిబిడే..



# పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్..!!

- ▸▸ పోలీసుల అదుపులో మల్లికార్జునరావు
- ▸▸ బెదిరింపు కాల్స్, సందేశాల గురించి పేషీలోని సిబ్బంది పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు
- ▸▸ ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు..
- ▸▸ నిందితుడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్టు పోలీసులు గుర్తించారు..
- ▸▸ ఈ నంబరు ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లికార్జునరావు పేరుతో ఉందని పోలీసులు తేల్చారు
- ▸▸ విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద టవర్ నుంచి కాల్స్ వచ్చినట్లు తేలింది
- ▸▸ ఆఘమేఘాలపై గాలింపు చేపట్టినా ఫోన్ స్విచాఫ్ చేయడంతో ఎక్కడ ఉన్నదీ గుర్తించడం కష్టంగా మారింది

**అమరావతి:** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను చంపేస్తామంటూ ఓ ఆగంతకుడు ఆయన పేషీకి ఫోన్ కాల్స్ చేయడంతో పాటు సందేశాలు పంపించడం కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. బెదిరింపు కాల్స్, సందేశాల గురించి పేషీలోని సిబ్బంది పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు వేగవంతం చేశారు. బెదిరింపు కాల్స్ చేసిన నూక మల్లికార్జునరావును అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. నిందితుడు మద్యం మత్తులో బెదిరింపు కాల్స్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. రహస్యప్రాంతంలో అతన్ని విచారిస్తున్నారు. పవన్‌కల్యాణ్ పేషీకి 95055 05556 నంబరు నుంచి కాల్ వచ్చినట్లు గుర్తించారు. ఈ నంబరు ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన మల్లికార్జునరావు పేరుతో ఉందని పోలీసులు తేల్చారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం



## అమరావతిపై చంద్రబాబు సర్కార్
# ఫుల్ ఫోకస్..!!

**నిర్మాణాలకు సీఆర్‌డీఏ తొలి ఆమోదం..**

**మొత్తం ఎన్ని వేల కోట్లంటే..**

ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు ఉన్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.


కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి కొత్త ఊపరిపోసుకుంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత అమరావతి సహా పోలవరంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వం.. నిధులు సమకూర్చడంపై ఫోకస్ పెట్టింది. నిర్మాణాలకు సంబంధించితాజాగా ముందుడుగు పడింది. CRDA ఆమోదించిన 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది. ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మెల్యే,

..2వ పేజీలో

## విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే...
# సహించేది లేదు

వైకాపా భూబకాసురులు రాష్ట్రంలో వేల ఎకరాలు కబ్జా చేశారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ, అసైన్డ్ భూముల వరకు అన్నీ కొట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- ▸▸ వైకాపా భూబకాసురులు రాష్ట్రంలో వేల ఎకరాలు కబ్జా చేశారు
- ▸▸ ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ, అసైన్డ్ భూముల వరకు అన్నీ కొట్టేశారు
- ▸▸ కూటమి ప్రభుత్వానికి వచ్చిన వాటిలో 68 వేల ఫిర్యాదులు భూకబ్జాలపైనే ఉన్నాయి
- ▸▸ బెదిరింపులతో కాకినాడ పోర్టు భూములను రూ.12 కోట్లకే కొట్టేశారు
- ▸▸ వైకాపా హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలేసి భూముల కబ్జాపైనే దృష్టి పెట్టారు
- ▸▸ మదనపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తగలబెట్టారు
- ▸▸ పల్నాడులో పిన్నెల్లి బ్రదర్స్ వెయ్యి కోట్ల విలువైన భూములను కొట్టేశారు
- ▸▸ అనంతపురం జిల్లాలో కేతిరెడ్డి బ్రదర్స్ సోలార్ భూములను కూడా వదల్లేదు
- ▸▸ మహిళా మంత్రులు రోజా, ఉష శ్రీచరణ్ కూడా భూకబ్జాలు చేశారు
- ▸▸ చంద్రబాబుపై విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు
- ▸▸ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ఆరోపణలు..



**విజయవాడ:** వైకాపా భూబకాసురులు రాష్ట్రంలో వేల ఎకరాలు కబ్జా చేశారని శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. ప్రభుత్వ భూముల నుంచి దేవాదాయ, అసైన్డ్ భూముల వరకు అన్నీ కొట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి వచ్చిన వాటిలో 68 వేల ఫిర్యాదులు భూకబ్జాలపైనే ఉన్నాయన్నారు. బెదిరింపులతో కాకినాడ పోర్టు భూములను రూ.12 కోట్లకే కొట్టేశారన్నారు. "వైకాపా హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాలన గాలికొదిలేసి భూముల కబ్జాపైనే దృష్టి పెట్టారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి, విథున్‌రెడ్డి వెయ్యి ఎకరాలు కబ్జా చేశారు. మదనపల్లె సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డులు తగలబెట్టారు. పల్నాడులో పిన్నెల్లి బ్రదర్స్ వెయ్యి కోట్ల విలువైన భూములను కొట్టేశారు. అనంతపురం జిల్లాలో కేతిరెడ్డి బ్రదర్స్ సోలార్ భూములను కూడా వదల్లేదు. మహిళా మంత్రులు రోజా, ఉష శ్రీచరణ్ కూడా భూకబ్జాలు చేశారు. చంద్రబాబుపై విజయసాయిరెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు" అని హెచ్చరించారు.

## అమరావతిలో చేపట్టాల్సిన...
# పనులకు ఆమోదం..!

**ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు.. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు**

**రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం అవుతుంది**

- ▸▸ ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ
- ▸▸ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం
- ▸▸ న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది
- ▸▸ ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలి
- ▸▸ హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది

**అమరావతి:** రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్‌వర్క్, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటుకు నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.






## బాబోయ్ మళ్లీనా.. బంగాళాఖాతంలో
# మరో అల్పపీడనం.!

(మొదటిపేజి తరువాయి)

పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా వేసింది. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని IMD అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించారు. కాగా ఇప్పటికే ఫెయింజల్ తుఫాను ప్రభావంతో ఏపీలోని నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, ఇటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఏపీలో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## పవన్ కల్యాణ్ పేషీకి బెదిరింపు కాల్స్..

**(మొదటిపేజి తరువాయి)** వద్ద టవర్ నుంచి కాల్స్ వచ్చినట్లు తేలింది. నగర కమిషనర్ రాజశేఖర్‌బాబు టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచి, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన పోలీసులతో నాలుగు బృందాలను ఏర్పాటు చేశారు. ఆఘమేఘాలపై గాలింపు చేపట్టినా ఫోన్ స్విచాఫ్ చేయడంతో ఎక్కడ ఉన్నదీ గుర్తించడం కష్టంగా మారింది. విజయవాడతో పాటు తిరువూరులోనూ గాలింపు చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు నిందితుడు మల్లికార్జునరావును అదుపులోకి తీసుకున్నారు.

## అమరావతిపై చంద్రబాబు సర్కార్ ఫుల్ ఫోకస్..!

**(మొదటిపేజి తరువాయి)** ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు ఉన్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న12 టవర్ల నిర్మాణానికి 984 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది ప్రభుత్వం. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయలు వెచ్చించనుంది. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో 15 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు, ట్రంకు రోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటి సరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు, హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి.

## విద్యార్థులకు పండగే.. పండగ..

**వరుసగా 3 రోజులు సెలవులు!**


**పాఠశాలలకు సెలవులు వస్తున్నాయంటే చాలు విద్యార్థులు ఎగిరి గంతులేస్తారు. ఇప్పుడు క్రిస్మస్ పండగ వచ్చేస్తోంది. విద్యార్థులకు గుడ్‌న్యూస్ తెలిపింది తెలంగాణ ప్రభుత్వం. క్రిస్మస్ పండగకు వరుస సెలవులను ప్రకటించింది..**



పాఠశాలలకు సెలవులు వస్తున్నాయంటే చాలు విద్యార్థులు ఎగిరి గంతులేస్తారు. ఇప్పుడు క్రిస్మస్ పండగ వచ్చేస్తోంది. ఎన్ని రోజులు సెలవులు ఇస్తారోనని విద్యార్థులు ఎదురు చూస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. క్రిస్మస్ పండగకు సెలవులను ప్రకటించింది. హైదరాబాద్ తోపాటు తెలంగాణలోని అన్ని జిల్లాలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఇవ్వనున్నట్లు వెల్లడించింది. డిసెంబర్ 24 నుంచి 26 వరకు ప్రభుత్వం క్రిస్మస్ సెలవులను ప్రకటించింది. దీంతో తెలంగాణలో అన్ని పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. డిసెంబర్ 24న క్రిస్మస్ ఈవ్, 25న క్రిస్మస్, 26న బాక్సింగ్ డే జనరల్ హాలీడే కావడంతో వరుసగా మూడు రోజులు సెలవులు వస్తున్నాయి. దీంతో వరుస సెలవులను ప్రకటించింది ప్రభుత్వం. కాగా, 2023లో క్రిస్మస్ వేడుకల కోసం తెలంగాణ ప్రభుత్వం ఐదు రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 22 నుంచి 27 వరకు సెలవులు ఇచ్చింది. ప్రస్తుతం మూడు రోజుల పాటు సెలవులను ఇస్తూ నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం.

## తిరుమలలో అన్యమత వస్తువుల విక్రయం..
# టీటీడీ నిఘా ఏమైంది.?

తాజాగా తిరుమలలో అన్యమతం గుర్తు, పేరు ఉన్న స్టీల్ కడియం అమ్మకం కలకలం రేపింది. సీఆర్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న SNC షెడ్ లోని 3 వ నంబర్ షాపులో కొనుగోలు చేసిన స్టీల్ కడియంపై అన్యమతానికి చెందిన గుర్తులు భక్తుడు కనిపెట్టాడు. దీంతో టీటీడీ అలెర్ట్ అయ్యింది. హైదరాబాద్ కు చెందిన శ్రీధర్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించు కున్నారు. అనంతరం షాపింగ్ చేశాడు. %ూచీజ% షెడ్ లోని 3 వ నంబర్ షాపులో స్టీల్ కడియం కొనుగోలు చేసారు శ్రీధర్. వసతి పొందిన



గదికి వెళ్లి స్టీల్ కడియంను గమనించాడు శ్రీధర్. స్టీల్ కడియంపై అన్యమతం గుర్తు, పేరు ఉండటంతో అవాక్కైన భక్తుడు విషయాన్ని టీటీడీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళాడు. చైర్మన్ ఆదేశంతో స్పందించిన విజిలెన్స్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది భక్తుడిని వెంట తీసుకెళ్లి షాప్ లో తనిఖీలు నిర్వహించారు. షాపును తాత్కాలికంగా మూసివేసి విచారణ చేపట్టారు. మరోసారి అన్య మతానికి సంబంధించిన వస్తువులు తిరుమలలో బయటపడటం చర్చగా మారింది.

## ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం
# విచారకరం - రిజిజు

**ఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చాలా విచారకరమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు. రాజ్యసభ ఛైర్మన్‌ను చూసి ప్రభుత్వం గర్విస్తోందని, ఆయన నిష్పక్షికంగా వ్యవహరిస్తారని కొనియాడారు. విలేకరులతో కిరణ్ రిజిజు మాట్లాడుతూ..ఎగువసభలో ఎన్డీయేకు మెజార్టీ ఉందన్నారు. రాజ్యసభ ఛైర్మన్ పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి తృణమూల్ కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీతో సహా పలువురు ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు కనీసం 50 మంది ఎంపీల మద్దతు అవసరం. అయితే, 60మంది ఎంపీలు ఈ తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ పేర్కొంది.

## చోరీ చేస్తూ గొడవపడ్డ దొంగలు..

**ఇంతకీ కారణమేంటంటే.!**

సంగారెడ్డి జిల్లా మునిపల్లె మండలం బుదేరా గ్రామంలో అశోక్ గౌడ్ అనే వ్యక్తి తన పల్సర్ బైక్ ను రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి లోపలికి వెళ్ళారు. రాత్రి ఒంటిగంట సమయంలో దొంగలు దర్జాగా బైక్‌ను చోరీ చేసేందుకు వచ్చారు. పల్సర్ వాహనాన్ని దొంగిలించేందుకు దాదాపు 15 నిమిషాలు శతవిధాలా ప్రయత్నించారు. అదే సమయంలో అక్కడ సీసీ కెమెరా ఉందని గుర్తించారు. ఇంకేముందు దొంగలకు చెమటలు పుట్టాయి. సీసీ కెమెరాను చూడకముందు సొంత బైక్‌ను తీసుకెళుతున్నట్లు తీసుకెళ్లజూశారు. ఇక సీసీ కెమెరా కంటపడగానే బైక్‌ను నువ్వంటే నువ్వు తీసుకెళ్లు అంటూ వారిలో వారే గొడవ పడ్డారు. చివరికి ధైర్యం చేసి ఆ బైక్‌ను అక్కడి నుంచి తీసుకెళ్లారు. ఇదంతా అక్కడి సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఆ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

## ఇక ప్రభుత్వ బడుల్లో పనిచేసే టీచర్లకు దబిడిదిబిడే..

### కీలక ఆదేశాలు జారీ చేసిన విద్యాశాఖ

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ పాఠశాలలతోపాటు కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటలు ఇకపై సాగేలా లేదు. ఇంతకీ అసలు విషయం ఏమంటే..**

**హైదరాబాద్, డిసెంబర్ 10:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర




పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెళు వెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. **ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యోగాలో ప్రవేశాలకు గడువు పెంపు...** ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

## గ్రూప్ 2 పరీక్ష వాయిదాకు హైకోర్టు నిరాకరణ..
# పరీక్షలు యథాతథం

**తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు వాయిదాను హైకోర్టు సోమవారం తిరస్కరించింది. గ్రూప్ 2 పరీక్ష, ఆర్ఆర్బీ పరీక్ష ఒకే రోజు ఉండటంతో గ్రూప్ 2ను రీషెడ్యూల్ చేయాలని పేర్కొంటూ సుమారు 22 మంది అభ్యర్థులు పిటీషన్లు దాఖలు చేయగా.. వీటిని విచారించిన కోర్టు ఇప్పటికే పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తైనందున వాయిదా వేయలేమంటూ..**

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం



చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది. కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/ 23542187ను సంప్రదించవచ్చు. లేదా helpdesk@tspsc.gov.inకు ఈ మెయిల్ చేయవచ్చు

## నేటితో 70వ వసంతంలోకి నాగార్జుసాగర్ డ్యాం..

**తెలుగు రాష్ట్రాలకు సంజీవిని**

**తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా పైరు పచ్చలతో సింగారించిన అద్భుత నిర్మాణ సౌధం నాగార్జునసాగర్ ప్రాజెక్టు. లక్షల మంది శ్రేయాన్ని అక్షయనం చేసిన శిలాక్షరమైన ఈ నవ దేవాలయానికి (డిసెంబర్ 10వ తేదీ) నేటితో 69 ఏళ్లు నిండి 70వ వడిలోకి అడుగపెట్టింది.**

మానవమేధో వికాసానికి ప్రతీక. భారత దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అత్యుత్తమ కీర్తి చంద్రిక. శ్రమ శక్తిని రుజువు చేసిన కరదీపిక. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా పైరు పచ్చలతో సింగారించిన అద్భుత నిర్మాణ సౌధం నాగార్జునసాగర్ ప్రాజెక్టు. అసమానమైన రాతి కట్టడంగా రూపు దాల్చిన శ్రమ సౌధం. లక్షల మంది శ్రేయాన్ని అక్షయనం చేసిన శిలాక్షరమైన ఈ నవ దేవాలయానికి (డిసెంబర్ 10వ తేదీ) నేటితో 69 ఏళ్లు నిండి 70వ వడిలోకి అడుగపెట్టింది. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా తీర్చిదిద్దిన ఈ మహా కట్టడం మహోన్నతమైన మానవ ప్రయత్నానికి మరుపురాని నివాళిగా నిలుస్తోంది. కరువు కాటకాలతో అల్లాడుతున్న రాష్ట్రానికి సాగునీటి ప్రాజెక్టు అవసరమని భావించి నల్లగొండ జిల్లా నందికొండ వద్ద కృష్ణానదిపై ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి పాలకులు నడుం బిగించారు. ఇంతటి అపురూపమైన ఈ ప్రాజెక్టుకు సరిగ్గా 69 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10వ తేదీన నాగార్జునసాగర్ వద్ద శంకుస్థాపన చేశారు.

**ఆనాటి ఆలోచన..నేటీ సాగర్ జలాశయం..** 1900 సంవత్సరం నుంచి కృష్ణానదిపై రిజర్వాయర్ నిర్మించాలనే ఆలోచన నాటి బ్రిటిష్ పాలకులకు కలిగింది. కృష్ణా జలాలు సద్వినియోగం చేసుకోవాలని తొలి నుంచి జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన ముక్త్యాల రాజా ప్రయత్నాలు ప్రారంభించారు. ఆకలి చావులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించాలని నవభారత నిర్మాత, తొలి భారత ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్ణయించారు. ఇందుకోసం తొలి పంచవర్ష ప్రణాళిక నుంచే సాగునీటి పథకాలు, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అందులో భాగంగానే దక్షిణాదిన నాగార్జునసాగర్‌కు శ్రీకారం చుట్టారు

**ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మిత రాతి కట్టడం..** 1955 డిసెంబర్ 10వ తేదీ నుంచి రోజుకు 45 వేల మంది 12 ఏళ్ల పాటు శ్రమించారు. మొత్తం 19 కోట్ల 71 లక్షల మంది ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుని ప్రపంచంలోనే అతి పెద్ద మానవ నిర్మితమైన కట్టడాన్ని ఆవిష్కరించారు. దీన్ని 1964లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కాలువలకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తం రూ.98 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చయింది. ఇప్పుడైతే వేలకోట్ల రూపాయలు వెచ్చించిన సాధ్యం కాని పని.

**ఆధునిక దేవాలయంగా.. నాగార్జుసాగర్..** భారత తొలిప్రధాని పండిట్ జనహర్ లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన సందర్భంలో నాగార్జున సాగర్‌ను 'ఆధునిక దేవాలయంగా' అభివర్ణించారు. ధాన్యాగారంగా విరాజిల్లి, ఆహారోత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి, గ్రామీణ ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి తోడ్పడింది. వ్యవసాయాభివృద్ధికి, దాని ద్వారా గ్రామీణ ఆర్థిక వికాసానికి సాగర్ జలాశయంతో బీజం పడింది.

**ప్రాజెక్టు ప్రత్యేకతలు..** ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు అన్నీ ఇన్ని కావు. ప్రపంచంలోనే అతిపెద్ద రాతి కట్టడంగా ఉన్న ఈ ప్రాజెక్టు 110 చదరపు మైళ్ళ విస్తీర్ణం కలిగిన జలాశయం ఉంది. గరిష్ట నీటి సాయి మట్టం 590 అడుగులతో 408 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించారు. మొత్తం ఆనకట్ట 5 కిలోమీటర్ల పొడవు కాగా, ప్రధాన డ్యాం 1.7 కిలోమీటర్లు, కుడి ఎర్త్ డ్యాం 1.8 కిలోమీటర్లు, ఎడమ ఎర్త్ డ్యాం 2.5 కిలోమీటర్లు ఉంది. 26 క్రస్ట్ గేట్లతో అద్భుతంగా నిర్మించారు. ప్రపంచంలోనే అత్యధిక డిశ్చార్జి సామర్థ్యం కలిగిన కాలువగా కుడి కెనాల్‌కు పేరుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో కట్టిన ఈ ప్రాజెక్టు దేశంలోని ప్రాజెక్టులకు తల్లి లాంటిది.

**22 లక్షల ఎకరాలకు సాగునీరు...** తెలుగు రాష్ట్రాల్లోని ఐదు జిల్లాల్లో కుడి, ఎడమ కాలువల ద్వారా 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఈ ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరు.. వేలాది గ్రామాలకు తాగునీరు అందిస్తోంది. కోట్ల గొంతుకలను తడుపుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు ఇది. హైలెవల్, లోలెవల్ కెనాల్ ద్వారా మరిన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టులో అంతర్భాగమైన ఎఎమ్మార్పీ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ జంట నగరాలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 600గ్రామాలకు తాగునీరు అందిస్తుంది.

**తెలుగు రాష్ట్రాలకు విద్యుత్ వెలుగులు...** తెలుగు రాష్ట్రాలకు వరప్రదాయినిగా కాకుండా విద్యుత్ వెలుగులను కూడా అందిస్తోంది. బహుళార్థ సాధక ప్రాజెక్టుగా ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్.. సాగు, తాగు నీరే కాదు తెలుగు రాష్ట్రాలకు విద్యుత్తు వెలుగులను కూడా విరిజిమ్ముతోంది. ఇది జాతీయ గ్రిడ్‌కు విద్యుత్ ఉత్పత్తికి కూడా మూలం. కుడి కాలువ విద్యుత్తు కేంద్రం ద్వారా 90 యూనిట్లు, ఎడమ కాలువ ద్వారా 60 యూనిట్లు విద్యుత్తు, మెయిన్ పవర్ హౌజర్ నుంచి 815మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుంది.

**చారిత్రాక ప్రాంతంలో సాగర్ నిర్మాణం...** నాగార్జున కొండ ప్రాంతంలో ఒకనాడు నెలకొన్న విజయపురి పట్టణం జలాశయంలో అంతర్భాగమైనప్పటికీ నేడు చారిత్రిక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉపయోగపడుతోంది. బుద్ధ భగవానుడి సందేశం.. ఆచార్య నాగార్జునుడి బోధనలతో ఈ ప్రాంతం చారిత్రాకంగా ప్రాధాన్యత ఏర్పింది. సాగర్ నిర్మాణ త్రవ్వకాల్లో అనేక బౌద్ధ చరిత్ర ఆనవాళ్లు, 30 బౌద్ధ విహారాలు, దేవాలయాలు, విగ్రహాలు వెలుగుచూడగా వాటిని సాగర్ కొండపై మ్యూజియంలో కొలువుతీర్చారు

**సిరులు పండిచుకున్న రైతులు...** జలాశయం నిర్మాణం తర్వాత అన్ని రంగాలలోనూ రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, ప్రజల జీవన నాగరికత, సుఖ సంతోషాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు దోహదపడింది. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయకట్టు రైతులు సిరులు పండించుకున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తర్వాతే నోట్లోకి నాలుగు వేళ్లు వెళ్లాయని రైతులు చెబుతున్నారు. కరువు కాటకాలతో అల్లాడుతున్న తమకు ఈ ప్రాజెక్టు దేవాలయంగా మారిందని రైతులు చెబుతున్నారు. ప్రాజెక్టు వల్లే అన్నం మెతుకులు తింటున్నామని దేశానికి అన్నం పెడుతున్నామని ఆయకట్టు రైతులు చెబుతున్నారు

### జిల్లేడు బుడుకల గ్రామంలో...
# రెవెన్యూ సదస్సు



**దేవనకొండ డిసెంబర్ 10 సూర్య న్యూస్:** మండల పరిధిలోని జిల్లేడు కొడుకుల గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పత్తికొండ ఆర్డిఓ భరత్, వాల్మీకి చైర్మన్ బొజ్జమ్మ, తాసిల్దార్ లోకేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించవద్దని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చర్చి సౌండ్ బాక్స్ కొరకు 20,000 ఆర్థిక సహాయం
# అందజేసిన ఈఎంసీ ఫౌండేషన్



**దుత్తలూరు డిసెంబర్ 10సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు అనంతసాగరం పట్టణంలోని ఎస్టీ కాలనీలో గల షకీనా ప్రార్థనా మందిరము నందు సౌండ్ బాక్స్ అవసరంగా ఉన్నదని స్థానిక సంఘ కాపరి పాస్టర్ సంపత్ ఈఎంసీ ఫౌండేషన్ ఆత్మకూరు వారికి విషయం తెలుపగా వెంటనే వారు స్పందించి 20000 రూపాయలు చెక్కును పాస్టర్ పి సుధీర్ బాబు, పి అనిల్ గారి ఆధ్వర్యంలో పి ఎడ్వర్డ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.


### రాజ్యసభ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి డిసెంబర్ 10 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యునిగా బీద మస్తాన్ రావు ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయించగా మంగళవారం బీద మస్తాన్ రావు నామినేషన్ దాఖలు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మన జిల్లా వాసి సేవా తత్పరుడు, అనుభవం ఉన్న నేత రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యేలు దగుమాటి కృష్ణారెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావు తదితరులు ఉన్నారు.

# విద్యావేత్త సి ఆర్ రెడ్డి జయంతి

**తాళ్లపూడి డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో మంగళవారం విద్యావేత్త సి ఆర్ రెడ్డిగా ప్రసిద్ధుడైన డాక్టర్ కట్టమంచి



రామలింగారెడ్డి జయంతి నిర్వహించ బడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సి ఆర్ రెడ్డి చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు సి ఆర్ రెడ్డి గురించి వివరిస్తూ సి ఆర్ రెడ్డి చిత్తూరు జిల్లా కట్టమంచి గ్రామంలో 1880 డిసెంబర్ 10న జన్మించాడు సి ఆర్ రెడ్డి ప్రతిభావంతుడైన సాహితీవేత్త విద్యావేత్త, పండితుడు, వక్త, రచయిత హేతువాది, ఆదర్శవాది, రాజనీతిజ్ఞుడు ఆంధ్ర భాషాభిరంజని సంఘంలో చురుకైన పాత్ర పోషించాడు అమెరికాలో విద్యాభ్యాసం చేసాడు అక్కడినుండి తిరిగి వచ్చిన తర్వాత బరోడా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గా చేరాడు మైసూరు విద్యాశాఖ ఇన్స్పెక్టర్ జనరల్ గా వ్యవహరించాడు ఆజన్మాంతం బ్రహ్మచారిగా జీవించాడు కవిత్వతత్వవిచారం, అర్థశాస్త్రం, ముసలమ్మ మరణం ఆయన రాసిన గ్రంథాల్లో పేరు గాంచినవి రాజకీయాల్లో పాల్గొన్నాడు ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఉపకులపతిగా సేవలందించాడు1951లో అనారోగ్యంతో మరణించాడు ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మధ్యాహ్న భోజన కార్మికురాలు వరలక్ష్మీ ఉన్నారు.

## క్రికెట్ పోటీలలో భాష్యం విద్యార్థులు ఘన విజయం





**దేవరపల్లి డిసెంబరు 10 సూర్య న్యూస్** రాజమండ్రి మున్సిపల్ కాలనీ క్రికెట్ క్రికెట్ పోటీలలో ఏడు భాష్యం బ్రాంచీలు తలపడగా దేవరపల్లి, జంగారెడ్డి గూడెం (బ్రాంచ్ టీమ్స్ మధ్య జరిగిన ఫైనల్ పోటీ లో దేవరపల్లి జట్టు 21 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఉత్కంఠ భరితంగా సాగిన పోటీలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా ఎపీస్పీ ఎల్. చెంచిరెడ్డి, భాష్యం జోనల్ ఇంచార్జ్ వి. ఆంజనేయులు, ప్రిన్సిపల్స్ పేరయ్య నాయుడు, సూర్యనారాయణ, హరిబాబు, సత్యనారాయణ, పార్వతి, దుర్గా ప్రసాద్ , రాహుల్, వ్యాయామ ఉపాధ్యాయులు మందు, స్వాతి అభినందించారు .

# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

### ఎస్టి గురుకుల విద్యార్థినీలకు పెన్నులు, బుక్కులు, పెన్సిల్స్, బిస్కెట్స్, పంపిణి చేసిన, ఎన్.హెచ్.ఆర్.సి కుటుంబ సభ్యులు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు

**పెనుకొండ డిసెంబర్ 10 సూర్య న్యూస్** ప్రతివ్యక్తి మానవ హక్కులను గుర్తించి, వాటిని సంరక్షించడంలో ప్రజల్లో



అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం 1948లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (%ఖణ౦=%) యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. %ఖణ౦=% ద్వారా అందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ కల్పించడమే లక్ష్యం,మానవ హక్కుల నిర్వచనం ప్రకారం,ప్రతి వ్యక్తికి జాతి, మతం, లింగం, రంగు, భాష, లేదా ఆర్థిక స్థాయిని పట్టించుకోకుండా హక్కులు సమానంగా ఉంటాయి, అందులో ముఖ్యమైన హక్కులు, జీవన హక్కు,స్వేచ్ఛ, సమానత్వం, మరియు భావ ప్రకటన స్వేచ్ఛ,ఈ హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రతి ప్రభుత్వానికీ బాధ్యతగా ఉంటుంది,ఈ సందర్భంగా డిసెంబర్ 10 న ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతాయి, మానవ హక్కుల పరిరక్షణకు ప్రజలు ఎంతగానో కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమాలు గుర్తుచేస్తాయి,సెమినార్లు, సదస్సులు, మరియు అవగాహన కార్యక్రమాలు ద్వారా మానవ హక్కుల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి చర్యలు తీసుకుంటారు. తాజా కాలంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఎక్కువగా జరగడం ఆందోళన కలిగించే విషయం, దేశాల్లో అనేక సమస్యలు, సంక్షోభాలు, మరియు సంక్షేమ విధానాల్లో లోటు వల్ల ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారు. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వాలు మరియు అంతర్జాతీయ సంస్థలు పటిష్ఠమైన విధానాలు అమలు చేయాలి, మానవ హక్కుల దినోత్సవం మనకు ఒక స్ఫూర్తి, ప్రతి వ్యక్తి



హక్కులను గౌరవించడమే నిజమైన సామాజిక సమతా వాతావరణాన్ని కల్పిస్తుంది, మానవ హక్కుల పరిరక్షణకు



మనమంతా బాధ్యత వహించి, శాంతి మరియు సమన్వయానికి ప్రాధాన్యం ఇవ్వాలి.అందువలన నేడు జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ దినోత్సవం సందర్భంగా NHRC చైర్మెన్ సంపత్ కుమార్ ఆదేశాలమేరకు,శ్రీ సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, శ్రీ సత్య సాయి జిల్లా NHRC ఉపాధ్యక్షులు కురుబ నంజుండ, అధ్యక్షతన పెనుకొండలోని ప్రభుత్వ గిరిజన పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ గిరిజన పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత,పెనుకొండ సబ్ డివిజనల్ పోలీస్ వెంకటేశ్వర్లు (డి.ఎస్.పి) అదేవిధంగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్, అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా %చీ౦=జ% రాయలసీమ మీడియా సెక్రెటరీ బి శ్రీనివాసులు, శ్రీ సత్యసాయి జిల్లా ఎన్. హెచ్. ఆర్.సి మహిళ అధ్యక్షురాలు బి.కళ్యాణి,మహబూబ్ భాష మండల అధ్యక్షులు, రాజేష్ ఖన్నా ప్రధాన కార్యదర్శి



పాల్గొని ఉపన్యసించారు, ప్రభుత్వ గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత ,మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ ఎప్పుడు ఏర్పడింది.ఎలా ఏర్పడింది. తెలియజేసినారు అదేవిధంగా డిఎస్పీ, మాట్లాడుతూ ముందుగా మీరు బాగా చదువుకోవాలి ఉన్నత శ్రేణికి ఎదగాలి అని మానవ హక్కులు పౌర హక్కులు ప్రాథమిక హక్కులు గురించి నిశితంగా విద్యార్థినీలకు తెలియజేసి సమాజం పట్ల తల్లిదండ్రుల పట్ల తోటి విద్యార్థిని ల పట్ల ఏలా ప్రవర్తించాలి వీటితో పాటు హక్కులు కూడా తెలుసుకోవాలని బాల్య వివాహాలు తదితర అంశాల విద్యార్థిని లకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పెనుకొండ ఎస్ఐ వెంకటేశ్వర్లు,సమాజంలో జరుగుతున్నటువంటి చెడు మంచి విషయాలు గురించి మరియు ఈ మధ్య అంతర్జాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రమాదాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చట్టాల గురించి నేరాల గురించి బాల్య నేరాల గురించి అవగాహన కల్పించారు తదనంతరం గౌరవ ప్రిన్సిపాల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు,ముఖ్య అతిథులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థినులకు పంచి వారికి బిస్కెట్స్,పెన్సిల్స్, పెన్నులు, నోటు పుస్తకాలు,పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎన్ మూర్తి, లిటిల్ ఏంజెల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ జాఫర్ వలి, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎడ్నమ్మ 17వ వర్ధంతి సందర్భంగా...
# పాస్టర్లకు బట్టలు పంపిణీ

**దుత్తలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పేటలో



ఉన్నటువంటి ఎద్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఎద్నమ్మ గారి 17వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో దేవుని సేవ చేస్తున్న పాస్టర్లకు నూతన వస్త్రములను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఈఎంసీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 17 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. అలాగే ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లా , తిరుపతి జిల్లాల్లో చేస్తూ ఉన్నామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని సేవకులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు పాస్టర్ పి సుధీర్ బాబు, పి అనిల్, చేతుల మీదుగా పి ఎడ్వర్డ్ గారి ఆధ్వర్యంలో పాస్టర్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది.

### బోడవారి పల్లి ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన
# తహశీల్దార్ వై నాగరాజు

### దాతల సహకారంతో పాఠశాల ఆవరణంలోని గుంతలను మట్టితో నింపిన వైనం

### కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు



**దుత్తలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్** మండలం లో బోడవారిపల్లి ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల గత కొద్దిరోజులుగా శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో, ఈ మధ్య పడినటువంటి తీవ్ర వర్షాలు కారణంగా పాఠశాలలోని గదులు, మరియు ఆరుబయట నీరు చేరడంతో విద్యార్థులు స్కూల్లో చదువుకొనటానికి ఇబ్బందికరంగా ఉండడంతో ఆరుబయట రేకుల షెడ్డు కింద విద్యాభ్యాసం నేర్చుకున్నటువంటి దాఖలాలు ఉన్నాయి. అయితే ఈ క్రమంలో బుధవారం స్థానిక తహశీల్దార్ వై నాగరాజు శిథిలావస్థలో ఉన్న పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి గుంతలలో మట్టిని నింపి ప్రస్తుతం విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించారు. ఈ మేరకు పాఠశాల మరమ్మత్తులకు కృషి చేసిన తహశీల్దార్ కు, దాతలకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.


# విధులకు డుమ్మా..!

### కొన్ని నెలలుగా మూతపడ్డ జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ...!


### జిల్లా కార్యాలయంలో కొన్ని నెలలుగా కనిపించని అధికారులు అటెండర్...?

**నంద్యాల డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** జిల్లాలో కొన్ని నెలలుగా లీగల్ మెట్రాలజీ జిల్లా కార్యాలయంలో ఏ ఒక










అధికారైన కనపడక పోతాడా అని పడిగా పులు కాస్తున్న ప్రజలు వ్యాపారస్తులు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం మూడు పూటలా తిరిగినా కానీ ఒక్క అధికారి కూడా కనిపించకపోవడం విశేషం ఎక్కడ అని ఫోన్ ద్వారా అధికారులను ప్రశ్నిస్తే మేము ఫీల్డ్ వర్క్ లో ఉన్నాము అని చెప్పడం అధికారులకు మామూలు అయిపోయింది కనీసం ఆఫీస్ కి వచ్చే ప్రజానీకానికి సమాధానం చెప్పడానికి కూడా అటెండర్ కూడా ఆఫీస్ కి రాకపోవడం విడ్డూరంగా ఉందని వ్యాపారస్తులు చర్చించుకుంటున్నారు ప్రతిరోజు మూతపడడంతో ఇక్కడ జిల్లా కార్యాలయం ఉందనే విషయమే స్థానిక ప్రజలు. మర్చిపోవడం కొసమెరుపు నంద్యాల జిల్లాలో పట్టణంలో గ్రామాల్లో మండలాల్లో తూకాలు, మోసాలను అరికట్టాల్సిన తూనికలు కొలతల శాఖకు కొన్నిరోజులుగా కార్యాలయం మూతపడడం విశేషం.క్షేత్ర స్థాయిలో కనీస పర్యవేక్షణ కొరవడటంతో తూకాల్లోమోసాలను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు ఉండటం లేదు. జిల్లా శాఖ కార్యాలయాల్లో కేవలం అటెండర్లు కూడా ఉండరు, వారితో ప్రైవేట్ వ్యక్తులతో కార్యాలయాలన నిర్వహిస్తున్నట్లు సమాచారం. జిల్లా అధికారులు ఉన్న కానీ తనిఖీలకు మాత్రం శూన్యం వ్యవసాయ మార్కెట్యార్డు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే తూకాలను తనిఖీ చేసిన సందర్భాలు ఎక్కడా లేవు. దీంతో వ్యాపారులు యథేచ్ఛగా మోసాలు కొనసాగిస్తున్నారు. గ్రామీణప్రాంతాలు,పట్టణప్రాంతాల్లో తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు ఎక్కడా చేపట్టడం లేదు. తనిఖీలు లేకపోవడంతో మోసాలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికి కొన్ని ప్రాంతాల్లో రాళ్లనే తూకాలుగా వాడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏళ్ల నాటి బాట్లను వినియోగిస్తున్నారు. వాటికి రెన్యువల్ చేసుకోవడం లేదు. ఎక్కువగా ధాన్యం తూకాలలో మోసాలు జరుగుతున్నాయి. సంచికి రెండు, మూడు కిలోల వరకు తూకాలు తక్కువగా వస్తున్నాయి. కూరగాయల మార్కెట్లు, దుకాణాల్లో తనిఖీలు చేయటం లేదు. ఏటా తూకం చేసే బాట్లకు, ఎలక్ట్రానిక్ కాంటాలను తనిఖీలు చేసి అన్ని సక్రమంగానే ఉన్నాయని నిర్ధారించి సీల్ వేయాల్సి ఉంటుంది. వాటి నిర్వహణ కోసం జిల్లాలో అధికారులు ఉన్న లేనట్లుగా వ్యవహరిస్తుంటారు అధికారులు ఉన్నప్పటికీ వాళ్లందరు కేవలం పట్టణాలకే పరిమితమయ్యారు. కొన్ని చోట్ల ఇంకా తక్కెడ బాట్లనే ఉపయోగిస్తున్నారు. కూరగాయల మార్కెట్ ,కిరాణాషాపులు ,ప్రాంతాలలోని గ్రామాలలో మోసాలు అధికంగా జరుగుతున్నాయి. మారుమూల ప్రాంతాలలో తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఈ కార్యాలయాన్ని తెరిపించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని ప్రత్యేక దృష్టి సారించి గాడిలో పెట్టాలని వ్యాపారస్తులు ప్రజలు కోరుతున్నారు.

సూర్య
బుధవారం 11 డిసెంబర్, 2024

### బయ్యారంలో సీఎం కప్ క్రీడలను
# ప్రారంభించిన సొసైటీ చైర్మన్

**క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి**

**క్రీడల్లో రాణించి జిల్లా స్థాయికి ఎంపికై మన మాడలానికి**

**మంచి పేరు తేవాలి : మూల మధుకర్ రెడ్డి**

**మహబూబాబాద్ డిసెంబర్ 10 సూర్య న్యూస్:-** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ దేవేంద్ర చారీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చేతుల మీదుగా సీఎం కప్ క్రీడలను అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సంవత్సర కాలంగా అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా సీఎం కప్ క్రీడలు నిర్వహించడం ఎంతో గర్వకారణం, కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడారంగం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని మూడు రోజులు పాటు జరిగే ఈ క్రీడల్లో విద్యార్థులు రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికై మన మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఐ తిరుపతి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో విజయ,సొసైటీ డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి,చెరుకుపల్లి నాగమణి నర్సయ్య,తమ్మిశెట్టి వెంకటపతి,మండ నాగరాజు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



### నీలూరు గ్రామం గతంలో...
# అభివృద్ధి నీళ్లు..!

**పామిడి డిసెంబర్ 10సూర్య న్యూస్** గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేమే అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న నాయకులు పనితీరు మండల పరిధిలో ని నీలూరు గ్రామానికి వెళితే వారి అభివృద్ధి చూడొచ్చు ఎందుకంటే గతంలో ఉన్న సర్పంచ్ సమయాన్నంతా కాలయాపన చేసి తూతూ మంత్రంగా గ్రామం పై పనులు చేసి కమిషన్ కకృత పడి రోడ్లు ఏ పని చేసినా నాసిరకంగా పనిచేసే గ్రామాన్ని ఎక్కడ కూడా అభివృద్ధి చేయకుండా సమయాన్ని వృధా చేశారని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మరలా ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీలూరు గ్రామ పంచాయతీ అభివృద్ధి చేస్తామని కూటమనేతులు చెబుతుంటే కూటం ప్రభుత్వం పై అక్కడున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నారు. ఎందుకంటే గతంలో ఐదు సంవత్సరాలు ఎక్కడా కూడా రేషన్ కార్డు గాని పింఛను గాని మంజూరు చేయకుండా చేసిన పనిలో కూడా కమిషన్ కక్కుర్తి పడి గ్రామాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడమే కాక ఆరోపణలు చేయడం ఎంతవరకు న్యాయం గతంలో నీలూరు గ్రామంలో చేసిన పనులపై విచారణ చేపట్టి అవినీతి జరిగిన పనులపై విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులకు గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామాల్లో రెవెన్యూ సదస్సు

**కాకినాడ బ్యూరో కిర్లంపూడి డిసెంబర్ 10 సూర్యన్యూస్** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో ఆంజనేయస్వామి గుడి దగ్గర ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ గవర్నమెంట్ వచ్చిన వెంటనే గత ప్రభుత్వం అడ్డగోలుగా చేసినటువంటి భూరక్ష చట్టాన్ని రద్దుచేసి భూమి మీద పూర్తి హక్కును రైతులకు కలుగజేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అలాగే ఈ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఉన్నటువంటి సమస్యలకు సత్వర పరిష్కారం అందజేయడం కోసం ప్రజల వద్దకు పాలన తీసుకురావాలన్న అంశంతో అన్ని గ్రామాల్లోని రెవెన్యూ సదస్సులు పెడుతున్నామని అలాగే రెవెన్యూ సదస్సులో తన యొక్క భూ సమస్యలు రెవెన్యూ సమస్యలను ఎమ్మార్వో దృష్టికి ఇక్కడ వచ్చినటువంటి అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులు అయిన 45 రోజుల్లోపు సమస్య పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### ఎస్ ఆర్ ఐ టి కళాశాల...
# విద్యార్థులకు సర్టిఫికెట్లు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్** స్థానిక మండల పరిధిలో లింగాపురం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం




బి.టెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులు వారికీ ఐ.సి.టి అకాడమీ సమన్వయముతో హనీవెల్ సైబర్ సెక్యూరిటీ వారు నిర్వహించిన శిక్షణ తరగతులు అనంతరం కండక్ట్ చేసిన పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సరిఫికేట్స్ ప్రిన్సిపాల్ డా. పాండురంగన్ రవి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమములో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్క రంగములో సైబర్ సెక్యూరిటీ కీలకమైనదని తెలిపారు. విద్యార్థులు అందుకున్న ఈ సెర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో చాల ఉపయోగపడుతాయని అన్నారు. సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి చేతుల మీదుగా హెచ్.ఓ.డి ల సమక్షంలో అందజేశారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులకు బదిలీలు సర్వసాధారణం

**చిప్పగిరి ఎస్ఐ సతీష్ కుమార్**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్** సమాజంలో పోలీసులు విధుల లో భాగంగా ప్రజలతో మమేకమై ఉంటూ



కలిసి మెలిసి ఉండాలని, పోలీస్ అంటేనే బదిలీలు సర్వసాధారణం అని చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్ స్టేషన్లో, పోలీస్ కానిస్టేబుల్ కృష్ణ సాగర్ బదిలీ సన్మాన కార్యక్రమాన్ని పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష రాజకీయ నాయకులు, పాత్రికేయ సంఘాల నాయకులు హాజరై చిప్పగిరి నుండి కర్నూల్ త్రి టౌన్ కు బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టబుల్ కృష్ణ సాగర్ కు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.



ఈ సందర్భంగా ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో కానిస్టేబుల్ కృష్ణ సాగర్ అంకితభావంతో విధులను నిర్వహించి మండలంలో ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు. కృష్ణ సాగర్ మాదిరి గా ప్రతి ఒక్క కానిస్టేబుల్ విధులు నిర్వహించి పోలీసులకు ప్రజలకు మంచి సంబంధాలు కలిగే విధంగా విధులు నిర్వహించాలి అన్నారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించినప్పుడు, ఏ చిన్న సమాచారం కావాలన్నా తొందరగా పోలీసులకు తెలుస్తుందన్నారు. విధి నిర్వహణలో బదిలీ అన్నది సర్వసాధారణమని పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్ళినా విధుల పట్ల అంకితభావంతో నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు ఖాదర్ బాషా, సుబ్రహ్మణ్యం, పోలీసులు భాస్కర్, షబ్బీర్, తిప్పన్న,రామోజీ, ఏఆర్ కానిస్టేబుల్ మద్దిలేటి, తోపాటు జర్నలిస్టు సంఘాల నాయకులు గోవిందరాజులు, యూసుఫ్, రవి, తో పాటు, నాయకులు హరి, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం

**పామిడి డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గుంతకల్లు నియోజకవర్గం సిసి రోడ్లు వేయాలని గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్లు వేయాలని ఆదేశించారు.అందులో భాగంగానే పామిడి మండలం గజరంపల్లి గ్రామంలో సిసి రోడ్లు పనులలో ఆ గ్రామాల్లో నివాసం ఉంటున్నటువంటి సాకే గోవింద్ సిసి రోడ్లు చేపడుతున్న దగ్గరికి వెళ్లి పనులు చేసేవారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాకే గోవింద్ మాట్లాడుతూ గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమాత్రం అభివృద్ధి చేయకుండా సమయాన్నంతా వృధా చేసి అభివృద్ధి చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తూ ఉన్నారు ఏది ఏమైనా గుమ్మనురు జయరాం ఎమ్మెల్యే అయిన తర్వాత మధ్యతరగతి కుటుంబాలకు మంచి జరిగిందని తెలియజేశారు.



# లింగ వివక్షను నిర్మూలిద్దాం

**గుంతకల్లు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారి ఆదేశాల మేరకు రెవిన్యూ ఆఫీసర్ శ్రీనివాసులు సూచన మేరకు డాక్టర్ కళ్యాణ్ పిపి యూనిట్



వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య విద్యా బోధకుడు సత్యనారాయణ మరియు వేణుగోపాల్ మాట్లాడుతూ లింగ వివక్షను నిర్మూలిస్తేనే సామాజిక పురోగతి, మహిళలపై వివక్ష తొలగితేనే సమ సమాజం సాధ్యమని తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్.సాల బాయి ప్రిన్సిపల్ అధ్యక్షతన లింగ వివక్ష బాల్యవివాహాలు, లింగనిర్ధారణ పరీక్షలు మరియు మహిళా విద్య-సాధికారత అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనాధిగా ఆడకూతురికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోతే భవిష్యత్తులో మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. అనంతరం బాల్య వివాహాలు అరికడతామని, మహిళా హక్కులు సాధిస్తామని, లింగ వివక్షను నిర్మూలిద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ చంద్రకళ, సలోమి విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన
# చర్యలు తీసుకుంటాం

**ఆర్.డి.ఓ భరత్ నాయక్**

**దేవనకొండ డిసెంబర్ 10 సూర్య న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్. డి. ఓ భరత్ నాయక్ అన్నారు.ప్రజల, ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు కుంకనూరు రెవిన్యూ నందు సర్వే నెంబర్ 591భూమిని కొలతలు వేశామని, 591 కు చుట్టూ బౌండరీలు ఏర్పాటు చేశామని, ఎవ్వరు ఆక్రమణ లో లేదని అన్నారు. 597 సర్వేనెంబర్ పూర్తిగా ప్రయివేట్ ల్యాండ్ అని ఆ సర్వేనెంబర్ లో దేవదాయ భూమి, ప్రభుత్వ భూమి ఉన్నది అన్న ఆరోపణ అవాస్తవమని ఆయన అన్నారు. వదంతులను ఎవ్వరు నమ్మవద్దు మీకు ఎటువంటి అనుమానం ఉన్న రెవిన్యూ ఆఫీస్ కు వెళ్లి రెవిన్యూ రికార్డులు తనిఖీ చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు.597 సర్వే నెంబర్ నందు ఏడు సెంట్లు ప్రభుత్వ భూమి తేలింది అని ఆ భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకుంటామని తెలియజేశారు. 593/1,595,596 సర్వేనెంబర్లు అన్ని కూడా ఆర్. ఎస్. ఆర్, ఆర్. హెచ్ రికార్డుల ప్రకారం ప్రయివేట్ పట్టా భూములే అని ఈ భూములు లో ఎటువంటి ప్రభుత్వ భూమి లేదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుదర్శనం, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల వీరేష్, కటీక కృష్ణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### సొంత ఖర్చులతో గర్భవతులకు
# మందులు పంపిణీ

**తొండూరు డిసెంబర్10 సూర్య న్యూస్** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరులో మంగళవారం డాక్టర్ రేష్మ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ అన్ని గ్రామాల నుండి వచ్చిన గర్భవతులకు, పరీక్షలు రక్తపోటు ,మధుమేహం, హిమోగ్లోబిన్ పరీక్షలు రక్తహీనత, కలిగిన ఐరన్, మాత్రలు అందజేశారు. అలాగే రక్త రుద్ధి కొరకు గర్భవతులందరికీ డాక్టర్ రేష్మ సొంత కర్చులతో ఉచితంగా చిక్కిలను అందజేశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు సాధారణ కాన్పులు చేయుటకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఆస్పత్రిలో కానుపులైన వారికి ఉచిత రవాణా ఉచిత డెలివరీ ఉచితం మందులు ఉచిత ఆహారం ఉచిత వ్యాక్సిన్ మరియు వెంటనే పుట్టిన తేదీ సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు కావున ప్రజల అవకాశాన్ని వినియోగించుకోవాలని డాక్టర్ రేష్మ అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారినీ విజయ హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య మరి కొంతమంది సిబ్బంది పాల్గొన్నారు.



### శస్త్ర కళాశాల యందు విద్యార్థులకు...
# మానవ హక్కుల అవగాహన సదస్సు

**గుంతకల్లు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మానవ హక్కుల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎస్ కృష్ణారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... మాన,ప్రాణాలకు భరోసా కల్పించేవే మానవ హక్కులు ఐక్యరాజ్య సమితి 1948 డిసెంబర్ 10వ తేదీన విశ్వ మానవ హక్కుల ప్రకటన ద్వారా మనవాళిక హక్కులు అందించగా భారత రాజ్యాంగంలోని నియమ నిబంధనలు వాటి పరిరక్షణకు దోహదపడుతున్నాయి. వ్యక్తిగత ద్వేషం కక్ష,కార్పన్యాల వల్ల మానవ జీవితానికి భరోసా లేకుండా పోయింది.మానవులకు ప్రాథమిక హక్కులు,,వాటి విధులు, విద్యాహక్కు, సమానత్వం,స్వేచ్ఛ



స్వాతంత్రపు హక్కువీటి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. సామాన్య ప్రజలకువ్యవస్థలు అందుబాటులో ఉన్నాయని, న్యాయవ్యవస్థలు, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్,లోకాయుక్త,మహిళా కమిషన్, లాంటి వ్యవస్థలు హక్కులను కాపాడడానికి ఉపయోగపడతాయని, అన్యాయం జరిగితే ప్రజలు ఈ సమస్యలను ఆశ్రయించి న్యాయం



పొందవచ్చు అని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సత్యసాయి జిల్లాల జోనల్ కన్వీనర్ గుమ్మనూరు నాగార్జున, గుంతకల్లు పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కళాశాల కస్పాండెంట్ చంద్రశేఖర్, కళాశాల సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

**ఆలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పార్టీ మండల




కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షత వహించివారు అనంతరం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దిలేటి శెట్టి, జిల్లా కమిటీ సభ్యులు భూపేష్ మాట్లాడుతూ వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు 2024 -25 బడ్జెట్ లో నిధులు కేటాయించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, 8 టీఎంసీ లోతో నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు, వేదావతి ప్రాజెక్టు సుబ్బరాయుడు అనే ఇంజనీర్ తో పరిశీలించి అనంతరం తుంగభద్ర డ్యామ్ నుంచి ఆ నీరు ఎలా వృధా అవుతాయి వాటిని ఎలా అరికట్టాలి తాగు, సాగుకు 8 టిఎంసిలతో హలహర్వి మండలం బిలేహాల్ దగ్గర ప్రాజెక్టు నిర్మాణం మధ్యలో ఆగిపోవడంతో,దీన్నికి నిధులు కేటాయించి పునర్నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, గోపాల్, రంగన్న, సిద్దేశ్వర కాలనీ శాఖ సమితి కార్యదర్శి సిద్ధప్ప, పెద్దహోతురు రాముడు, వన్నూరు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ల్యాబ్ అసిస్టెంట్ అనూజ్ సింగ్ పటేల్,**

**ప్రిన్సిపాల్ సి.హెచ్. ప్రభాకరరావులు సస్పెన్షన్**

**ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్**

**పాడేరు డిసెంబరు 10సూర్య న్యూస్:** బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రాజెక్టు అధికారి వి.



అభిషేక్ ? ఎం ఆర్ ఎస్ పాఠశాలను సందర్శించారు. బాలకపై అఘాయిత్యానికి పాల్పడిన ల్యాబ్ అసిస్టెంట్ అనూజ్ సింగ్ పటేల్ ను సస్పెండ్ చేసారు. అదే విధంగా ప్రిన్సిపాల్ సి. హెచ్. ప్రభాకరరావు ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ 2వ తేదీన అఘాయిత్యం జరిగితే 5వ తేదీ వరకు అధికారుల దృష్టికి తేలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్కూలు పనిచేస్తున్న ల్యాబ్ అసిస్టెంట్ పాఠశాల విద్యార్ధిని పై అఘాయిత్యానికి పాల్పడ్డాడని సబ్ కలెక్టర్ కార్యాలయం ఉద్యోగి ద్వారా సమాచారం తెలుసుకుని సబ్ కలెక్టర్ విచారణ చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్పీగారితో చర్చించి బాలికలపై లైంగిక వేదింపులకు పాల్పడిన అనూజ్ సింగ్ పటేల్ను అరెస్టు చేసి అతనిపై ఫోక్సో చట్టం నమోదు చేసి అరెస్టు చేసామన్నారు. సెక్షన్ 5సి, సెక్షన్ 5ఎఫ్. సెక్షన్ 5ఎల్ కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై జిల్లా గిరిజన సంక్షేమాధికారి నేతృత్వంలో ఐసిడి ఎస్ ఆధికారులతో ఎంక్వైరీ కమిటీ వేయడం జరిగిందన్నారు. సమగ్రమైన విచారణ చేసి చర్యలు తీసుకుంటా మన్నారు. బాధిత బాలికకు వైద్య పరీక్షలు చేయించిడం జరిగిందన్నారు. అబ్జర్వేషన్ ఉంచామని చెప్పారు. బాధిత బాలికకు అన్ని విధాల కాపాడతామని తిరిగి వేరే ఇ ఎం ఆర్ ఎస్ పాఠశాలలో చేర్పిస్తామన్నారు. అన్ని యాజమాన్యాల పాఠశాలలో ఐసిడి ఎస్, వన్ స్టాప్ సెంటర్ అధికారులతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. గత నెలలో బంధవీధి పాఠశాలలో జరిగిన సంఘటనపై ఎంపిడిఓ కార్యాలయం సిబ్బందిపై ఫోక్సో కేసు పెట్టి జైలుకి పంపించా మన్నారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తే ఫోక్సోకేసు నమోదు చేస్తామన్నారు. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షే శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, గురుకులం ప్రిన్సిపాల్ మూర్తి, సిడిపి ఓ ఝాన్సి లక్ష్మి, వన్స్టాప్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో అంతా...
# అవినీతిమయం..!

**పామిడి డిసెంబర్ 10 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పల్లె గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు అందేలా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అవినీతికి తావు లేకుండా పరిపాలన సాగిస్తుంటే దీనికి విరుద్ధంగా గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉపాధి పనులు జరిపించాలంటే ముడుపులు ఇవ్వాల్సిందేనని రైతులు గుసగుసలాడుతున్నారు వివరాల్లోకి వెళితే పామిడి పట్టణంలో నూతనంగా పంచాయతీ అయినందున ఉపాధి హామీ బుక్కులు ఇవ్వాలంటే 200 నుంచి 300 రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎందుకంటే వీటికి తోడు కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్ ఏకంగా మాకు అండగా ఉపాధి హామీ సంబంధిత అధికారి అండగా ఉంది మేము చెప్పిందే వేదం మేము చేసేదే శాసనమనే విధంగా చెబుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోకుండా ఉండటం గమనార్హం ఎందుకంటే ఫీల్డ్ అసిస్టెంట్లు చాలామంది అవినీతికి పాల్పడిన ఇదేచ్ఛంగా చెబుతున్నా ఆ అధికారి మాత్రం చూసి చూడనట్లు ఉండటం వల్ల అనుమానాలకు తావిస్తుంది మండల పరిధిలో ఏకంగా ఒక ఫీల్డ్ అసిస్టెంట్ పనితీరు ఎలా ఉందంటే ఉపాధి హామీ పనులకు రైతులకు రాకున్నా అలాంటివారికి బిల్లులు పడుతాయి కచ్చితంగా వచ్చి పని చేసిన వారికి మాత్రం బిల్లును పడవని రైతులు లబోది ఇవ్వమంటున్నారు. పనిచేయని వారిలో రైతులకు అర్థం నాకు అర్థం నాకెంత అనే విధంగా పని చేస్తున్నారని రైతులు గుసగుసలాడుతున్నారు ఏమీ ఇంత అవినీతి జరుగుతున్న సంబంధిత అధికారి మాత్రం చూసి చూడనట్లు ఉండటంపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు వీటికి తోడు రైతులు ఆర్టికల్చర్ కావాలని సంప్రదిస్తే ఆ అధికారి మాత్రం సరైన సమాధానం మాత్రం ఉండదు ఎందుకంటే మీరు ఏమైనా చేసుకోవడీ నేను చెప్పిందే వేదం అంటుంది ఇప్పటికైనా సంబంధిత చర్యలు తీసుకుని రైతులకు అన్యాయం చేస్తున్నటువంటి అధికారిపై చర్యలు తీసుకోవాలని రైతులు న్యాయం చేకూరేలా చర్యలు తీసుకోవాలని రైతులు పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రక్తదానంతో మానవత్వం చాటుకున్న రైల్వే ఉద్యోగి

**జగ్గయ్యపేట డిసెంబర్10 సూర్యన్యూస్ :** నియోజకవర్గానికి చెందిన రైల్వే ఉద్యోగి కోట ప్రభాకర్ రావు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తాజాగా, ఆయన 11వ



సారి విజయవాడ వెళ్లి రక్తదానం చేసి మరో జీవితాన్ని కాపాడారు. వత్సవాయి మండలం మాచినేని పాలెం గ్రామానికి చెందిన ప్రభాకర్ రావు,ప్రస్తుతం జగ్గయ్యపేట పట్టణం మక్కపేట ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారు. జగ్గయ్యపేట ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి సర్జరీ కోసం అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరమని వాట్సాప్ గ్రూపులో తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి రక్తదానం చేశారు.ఇదే కాకుండా, గతంలో కూడా విజయవాడ వెళ్లి రక్తదానం చేసిన ప్రభాకర్ రావు, ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు...
# అడ్వాన్స్డ్ ఎంటర్ ప్రెన్యూర్షిప్ స్కిన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహణ

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్** జేఎన్టీయూకే ప్రాంగణంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కాకి








నాడ (యుసిఈ)కే కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ (సి ఎస్ ఈ) విభాగం మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ మరియు మీడియం ఎంటర్ప్రైజెస్ సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాల్ నందు ఈనెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు జనరేషన్ ఏ ఐ ఫర్ డేటా అనలిటిక్స్ వారం రోజులపాటు ఇంజనీరింగ్ విద్యార్థు లకు అడ్వాన్స్డ ఎంటర్ ఫ్రెన్యూర్షిప్ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించుచున్నా రు. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ఉపకులపతి ప్రొఫెసర్ కె.వి. ఎస్. జి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేయగా అతిథులుగా ఇన్చార్జి రిజిస్టర్ ప్రో. వి.రవీంద్ర నాథ్, యు సి ఈ కే ప్రిన్సిపల్ ప్రో. ఎస్ మోహన్ రావు, ఇండియన్ నర్వర్స్ సీఈవో డి.సాయిసతీష్లు విచ్చేశా రు. అడ్వాన్స్డ ఎంటర్ పెన్యూర్ షిప్ స్కిల్స్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్కు సిఎస్ ఈ విభాగాధిపతి ప్రో. ఎస్ రామకృష్ణయ్య కన్వీనర్ గా వ్యవహరిస్తుండగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్. ఎన్ఎస్ ఎస్ఎస్ఎన్. ఉషా దేవి డా.ఎస్.సురేఖలు కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఉప కులపతి ప్రో.కె వి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ధూమపానం, మద్యపానం, డ్రగ్స్, కు దూరంగా ఉండాలని అటువంటిప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు మార్గం సుగమయ మవుతుం దన్నారు. ప్రపంచంలో ఉత్తమమైన వ్యసనం జ్ఞానాన్ని పెంపొ ందించుకోవడమే అన్నారు. సరికొత్త ఆలోచనలను స్నేహితుల తో చర్చించుకోవడం ద్వారా ఉత్తమమైన ప్రొడక్ట్స్ రూపొందిం చవచ్చు అన్నారు. ప్రపంచ మార్కెట్ అంతా భారత్ వైపే చూస్తుందని దాన్ని అందిపుచ్చుకునేందుకు వినూత్న ఆలోచ నలతో ముందుకు రావాలన్నారు. ఇన్చార్జి రిజిస్టర్ ప్రో. వి. రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఒక వినూత్న ఆలోచనను ఉత్పత్తిగా తీర్చిదిద్దగలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఇటువంటి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లను సద్వినియోగ పరుచుకుని ఏఐ ఆధారిత ఉత్పత్తులను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు, అధ్యాపకులు, జేఎన్టీయూకే మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో మృతి చెందిన కుటుంబానికి
# 10లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**విద్యుత్ షాక్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి**

**పాడేరు డిసెంబర్ 10సూర్య న్యూస్:** విద్యుత్ షాక్ తో మృతి చెందిన వారి కుటుంబానికి 10లక్షల చొప్పున 30 లక్షలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని



సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. పెదబయలు మండలం, కిముడుపల్లి పంచాయతీ,గాడుగుపల్లి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన ఘటన హృదయ విదరమైనదని ఈ సంఘటన లో లక్ష్మి (32)పిల్లలు ఇద్దరు కరెంట్ షాక్ తో తల్లి కొడుకు కూతురు మరణించారనీ. దీనిపై అధికారులు తక్షణమే విచారణ జరిపి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఒక గ్రామంలో ఒక కరెంటు స్తంభం మార్చాలంటే ఒక పర్మిషన్ తీసుకుని కరెంటు స్తంభం మార్చ వచ్చు .అన్ని స్తంభాలు జీవో టేకింగ్ చేసి ఉంటారనీ.ఈ ఘటన ఏజెన్సీ ప్రాంతంలో జరగడం చాలా చింతిస్తున్నామనీ. ఈ రకమైన ఘటన దరుణమైందనీ. దీనికి ఈ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి కనుక ఆ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోనీ నష్టపోయిన వారికి 10 లక్షల చొప్పున 30 లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందనీ అన్నారు.

## కరెంట్ షాక్ కు గురై మరణించిన బాధిత కుటుంబానికి
# అరకు ఎమ్మెల్యే భరోసా

**పాడేరు డిసెంబర్ 10సూర్య న్యూస్ :** నిన్న పెదబయలు మండలం కీముదుపల్లి పంచాయితీ గడుగుపల్లి గ్రామానికి కొర్ర లక్ష్మి(36) అమే కుమారుడు సంతోష్ (13) కుమార్తె అంజలి






(10) కరెంట్ షాక్ కు గురై ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించగా వారి కుటుంబ సభ్యులకు పాడేరు జిల్లా ఆసుపత్రిలో వెళ్లి పరామర్శించిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యులుబి రేగం మత్స్యలింగం ఈ సందర్భంగా పాడేరు జిల్లా ఆసుపత్రిలో చేరుకొని మృత దేహాలను పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. అలాగే ప్రభుత్వం నుంచి సహాయం వచ్చే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. మరియు ప్రభుత్వం తక్షణమే బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఆసుపత్రి సూపరిడెంటెడ్ డాక్టర్ విశ్వామిత్ర మరియు కీముదుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ శోభారాణి , అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ కార్యదర్శి తమన్ , పంచాయితీ పెద్దలు వంతల అప్పారావు , పాంగి రామారావు తదితరులు ఉన్నారు.

## గిరిజన ప్రాంత సమస్యలు గురుకులపాఠశాల,కళాశాలలో
# ఉద్యోగుల సమస్యలు

**గిరిజన శాఖ మంత్రిదృష్టికి రాష్ట జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు డిసెంబర్ 10సూర్య న్యూస్:** విశాఖపట్నంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా



కలిశారు అనంతరం గిరిజన ప్రాం తంలో నెలకొన్న సమస్యలతో పాటు గురుకుల పాఠశాల, కళాశాలలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంద ర్భంగా ఆయన మీడియాతో ఫోన్లో మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతంలో గురుకుల పాఠశాల కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎన్నో రోజులుగా పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా చూడాలని అదే విధంగా గిరిజన ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిస్కారం చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశానని, రాష్ట్ర గిరిజన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సానుకూలంగా స్పందిస్తూ హామీ ఇచ్చారని చెప్పారు. త్వరలో నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్ని పరిష్కార దిశగా జిల్లా కలెక్టర్ తో చర్చించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## బాధిత కుటుంబానికి రూ.3 లక్షలు
# ఆర్థిక సహాయం

**పాడేరు డిసెంబరు 10 సూర్య న్యూస్:** పెదబయలు మండలం కిముదుపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ రూ.3లక్షల తక్షణ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసారు. కొర్రా మోహనరావు భార్య




లక్ష్మి, పెద్ద కుమారుడు సంతోష్, కూతురు అంజలి విద్యుత్ ప్రమాదంలో సోమవారం మృతి చెందిన ఘటన విధితమే. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ చేతుల మీదగా శుక్రవారం రూ.3లక్షల చెక్కును అందజేసారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. బాధితులకు ఒక్కొక్కరి రూ.5 లక్షల చొప్పున పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. బాధిత కుటుంబానికి ముందుగా రూ.3 లక్షలు అందించామని పరిహారం విడుదలైన తరువాత రూ.12 లక్షలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పెదబయలు తాహసిల్దార్ రంగారావు, మహిళా పోలీస్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్స్ వారి మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్ ఆవిష్కరణ

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగలి**

**కాకినాడ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ చేతులమీదిగా మెడికవర్ హాస్పిటల్స్ వారి మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును ఆవిష్కరించడం జరిగింది. వైద్య సేవలలో సరికొత్త ప్రారంభం ఒక కార్డు అనేక ప్రయోజనాలు ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ "ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు ఈ ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు మరింత చేరువ అవ్వటానికి ఎంతో ఉపయోగపడతాయి. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణను మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫ్యామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం.శు భాకర రావు మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ - ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్ తో సామాన్య ప్రజలతో బంధాన్ని బలోపేతం చేయడానికి మరియు మేము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు సదుపాయాలతో అనుభవజ్ఞులైన డాక్టర్లతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి మా మార్గం అని అన్నారు. ఇప్పుడు మన 23 మెడికవర్ హాస్పిటల్స్ లో ఓపి




కన్సల్టేషన్లపై 30% తగ్గింపు, ఒపిడి పరిశోధనలపై 15% తగ్గింపు ఐ పి మరియు డే-కేర్ సేవలపై 10% తగ్గింపు (ఫార్మసీ మరియు వినియోగ వస్తువులు మినహా) బీమా మరియు కార్పొరేట్ అడ్మిషన్ల కోసం వైద్యేతర సేవలపై 50% తగ్గింపు, 10 కిమీ లోపు ఉచిత అంబులెన్స్ పికప్ మరియు డ్రాప్, హోమ్కేర్ సేవలపై 30% తగ్గింపు (ఫార్మసీ మినహా) రూ.5000 కంటే ఎక్కువ బిల్లులకు ఫార్మసీపై 20% తగ్గింపు మరియు హెల్త్ చెక్అప్స్ పై 10% తగ్గింపు పొందవచ్చు ఈ కార్డ్ గరిష్టంగా నలుగురు కుటుంబ సభ్యులను కవర్ చేస్తుంది మరియు మెడికవర్లో ఖర్చు చేసే ప్రతి రూ.1000 కి ఒక్కో పాయింట్కి రూ.1 చొప్పున రీడీమ్ చేసుకోగలిగే ఫ్యామిలీ రివార్డ్లను అందిస్తుంది. లబ్ధిదారులు పేరు, వయస్సు, చిరునామా, ఫోన్ నంబర్ మరియు బ్లడ్ గ్రూప్ వంటి వివరాలను అందించడం ద్వారా నమోదు చేసుకోవచ్చు దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్తో కూడిన డిజిటల్ కార్డ్ వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడుతుంది అనంతరం ఫిజికల్ నమోదు చేయబడిన చిరునామాకు కార్డ్లు అందించబడతాయి అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ మార్కెటింగ్ హెడ్ ఎన్ నాగరాజు, మాట్లాడుతూ మెడికవర్డ్ కార్డు తో మీరు ఎక్కడ ఉన్నా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అని తెలిపారు.

## మానవ హక్కుల పరిరక్షణ

# అందరి బాధ్యత

**గోపాలపురం డిసెంబర్ 10 సూర్యన్యూస్:** మానవ హక్కుల దినోత్సవం సందర్భం గా హ్యూమన్ రైట్స్ మిషన్ మండల ప్రెసిడెంట్ రాయపాటి నరసింహ ఆధ్వర్యం లో గోపాలపురం మండలంలోని సాగి పడులో గల లెపర్స్ కాలనీ నందు ఉన్న వృద్ధులకు పళ్ళు పలహా రాలు తమ వంతుగా సహాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమానికిముఖ్య అతిధిగా హ్యూమన్ రైట్స్ మిషన్ జిల్లా అధ్యక్షులు దొడ్డిపట్ల సీతారామ ప్రసాద్ హాజరయ్యారు. గోపాలపురం మండల ప్రెసిడెంట్ రాయపాటి నరసింహ వైస్ ప్రెసిడెంట్ చీర్ల పోసిబాబు,జనరల్ సెక్రటరీ కుచ్చు నరేష్, తాళ్లపూడి మండల ప్రెసిడెంట్ కవల బాల మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ మానవ హక్కులు పరిరక్షణ అనేది ఒక ఉన్నత మైన భాధ్యత అని , నేటి సమాజం లో తమ హక్కులను కపాడు కోవడం ప్రతి పౌరుడి భాధ్యత అని హక్కులను కాపాడు కోవడం కోసం ప్రతి పౌరుడు ముందడుగు వేయాలని, యువత పౌర హక్కుల గురించి క్లుప్తంగా తెలుసుకుని సమాజాన్ని ముందుకు నడిపించాలని, .మానవ హక్కుల ఉల్లంఘనలకు స్వస్తి చెప్పేలా సమాజాన్ని తీర్చి దిద్దేందుకు హ్యూమన్ రైట్స్ మిషన్ తో కలిసి నడవాలని , ఆసక్తి వున్న వారు మమ్మలని సంప్రదించవచ్చు అని తెలియచేశారు.



## వివిధ పథకాలపై....

# అవగాహన కార్యక్రమం

**రాయదుర్గం డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** ఉద్యాన శాఖలో అమలయ్యే పథకాలపై మండల కేంద్రంలోని ఎస్సీ ఎస్టీ రైతులకు మంగళవారం బొందనకల్ తాండ ఉద్యాన శాఖ అధికారిని మౌనిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు, ఈ ఈసందర్భంగా, ఆమె మాట్లాడుతూ, చీని, మామిడి, జామ ,బొప్పాయి నేరేడు ,డ్రాగన్ ఫ్రూట్స్, అంజూర్ ఇతర పండ్ల తోటల్లో పెంపకానికి ఉద్యాన శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూక్ష్మ నీటిపారుదల పథకం 90% సబ్సిడీతో రైతులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు . టమాటో, మామిడి పంటలకు రబీ సీజన్లో 1600, 1650 ప్రీమియం చెల్లించడం వలన వాతావరణ బీమా వర్తిస్తుందని రైతులకు సూచించారు. ఎస్సీ ఎస్టీ రైతులకు పంటకోత ప్రయోగాలు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, అనంతరం నిలువ చేసుకోవడానికి ప్యాక్ హౌస్ పతకం అందుబాటులో ఉంటుందని ఫామ్ పాండ్స్ మొదలగు పథకాలు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట సాగులో మెలుకుల యాజమాన్యం పద్ధతులు తెగులు నివారణ పలు అంశాలు అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స మండల మానేజర్, రైతు సేవ కేంద్రం సిబ్బంది నాగరాజు హార్టికల్చర్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులతో భూమి తాలూకు...

## సమస్యలకు పరిష్కారం - తాసిల్దారు సతీష్

**హొళగుంద డిసెంబర్ 10 సూర్య న్యూస్:** రెవిన్యూ సదస్సులతో భూమి తాలూకు సమస్యలకు సత్వర పరిష్కారం అందించబడుతుందని తహసిల్దారు సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఎల్లార్తి గ్రామంలో వీఆర్వో ప్రహల్లాద ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొని భూరీ సర్వేలో జరిగిన కొన్ని సమస్యలపై ఆయన రైతుల నుండి వచ్చిన విన్నపాలకు పరిష్కారం అందించటం కోసం రెవిన్యూ అధికారులు సత్వరమే చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే గతంలో భూ రీ సర్వేలో భాగంగా జరిగిన తప్పిదాలకు సైతం సరిచేసి వాటిని పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు ప్రజల నుండి అనేక వినతి పత్రాలు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురువ చాముండేశ్వరి, నాయకులు దర్గన్న,డిటి నిజాముద్దీన్,ముకుందరావు,వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం వెళ్లే భక్తులకు శుభవార్త

### ఇకపై రద్దీ రోజులలోను శ్రీశైలంలో స్పర్శ దర్శనం

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 10 సూర్య న్యూస్** శ్రీశైలం క్షేత్రంలో ఇకపై భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజులలోను స్పర్శ దర్శనం అవకాశం కల్పించేలా చర్యలు చేపడుతున్నట్లు దేవస్థానం ఈవో శ్రీనివాసరావు తెలిపారు. గతంలో శని, ఆది, సోమవారాలతో పాటు పర్వదినాల సమయంలో భక్తుల రద్దీ దృష్ట్యా స్పర్శ దర్శనం నిలిపి వేసినట్లు చెప్పారు. ఇకపై ఆయా రోజుల్లోనూ నాలుగు విడత లుగా అలంకార దర్శనము, మూడు విడతలు గా స్పర్శ దర్శనానికి నిర్దిష్ట సమయం కేటాయించినట్లు వెల్లడించారు. భక్తుల విజ్ఞప్తుల మేరకు ప్రతి శని, ఆది, సోమవారాలతో పాటు ప్రభుత్వ సెలవు దినాలలో మొదలైన రద్దీ రోజులలో కూడా నిర్దిష్ట వేళల్లో స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో పేర్కొన్నారు. స్పర్శ దర్శనం ఉదయం 7.30 నుండి 9 గంటల వరకు,11:45 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు, రాత్రి 8:30 నుండి 10 గంటల వరకు స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వామి వారి అలంకార దర్శన సమయాలు ఉదయం 4:30 నుండి 7:30 వరకు స్వామివారి అలంకార దర్శనము,ఉదయం 9:30 నుండి 11:45 నిమిషాల వరకు, మధ్యాహ్నం 1:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి అలంకార దర్శనము సాయంత్రం 4 గంటలకు ఆలయ శుద్ధి ఉంటుంది. సాయంత్రం 5:30 నుండి రాత్రి 8:30 వరకు స్వామివారి అలంకార దర్శనం ఉంటుందని ఆలయ ఈవో పేర్కొన్నారు.



# వైసీపీ నాయకులపై విష ప్రచారమే అజెండాగా రెవిన్యూ సదస్సులు

### మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నాయకులపై విష ప్రచారమే అజెండాగా రెవిన్యూ సదస్సులు సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం దొరసాని పల్లె గ్రామంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత రెవిన్యూ సదస్సులో పాల్గొనడం ఆనందకరమన్నారు. అయితే ఈ సభలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టిస్తున్నారని, యువతకు ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని, పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలపడంతో పాటు జగన్ గతంలో రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారని, రాయలసీమ ద్రోహి అని, బటన్ రెడ్డి అని, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తాను భూములు ఆక్రమించినట్లు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించానని విమర్శించారని వివరించారు. కాగా ఇంచార్జ్ మంత్రి సవిత తెలిపిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం అప్పులు తేవడం, విద్యుత్ బిల్లుల పెంపు, నిత్యావసర ధరల పెంపు, బెల్టు షాపుల ఏర్పాటు, ఫించన్ల తొలగింపు, గ్రామీణ ప్రాంతాల్లో టోల్ గేట్ ల ఏర్పాటు ఇదేనా సంపద సృష్టి అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు అన్నారు సామాజిక ఫించన్ల పెంపు తప్పా మేనిఫెస్టోలోని ఏ



ఒక్క పథకాల అమలు జరగడం లేదన్నారు. ఉచిత ఇసుక సరైన విధాన రూపకల్పనే జరగడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500 రూపాయల నగదు పంపిణీ, 50 సంవత్సరాల ఫించన్, రైతులకు 20వేల పంటసాయం, చేనేత లకు ఉచిత విద్యుత్ ఇంకా అమలే చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఈ 6 నెలల కాలంలో ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేశారో, ఎన్ని ఉద్యోగాలిచ్చారో తెలపాలన్నారు. కొత్త ఉద్యోగాల మాట అటుంచి వున్న ఉద్యోగస్థులకే జీతాలు అందక ధర్నాలు చేసే దుస్థితి కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిందని వివరించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, దానిని కేంద్రమే పూర్తి చేయాల్సి వుండగా, గతంలో ప్రధాని మోదీ చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాజెక్టు ను ఏటీఎంల వాడుకుంటున్నారని విమర్శించారు. కేవలం రాజధాని ప్రాంత పనులు మాత్రమే జరుగుతున్నాయని, అవి కూడా కేవలం కమ్మ కులస్తుల, టిడిపి నాయకుల ఆస్తి విలువ పెంపుకే జరుగుతున్నాయని వివరించారు. కాగా ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత తనపై అసత్య ఆరోపణలు చేస్తున్న వరద నిరూపించాలని సవాల్ విసిరారు. ఆయన ఆరోపణలు నిరూపిస్తే తాను రానున్న ఎన్నికలలో పోటీ చేయనని స్పష్టం చేసారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయం లో చుక్కల భూముల సమస్యలు పరిష్కరించారని, రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వేలు చేయడంతో పాటు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న రెవిన్యూ సదస్సులను అసలు ప్రచారమే లేకుండా చేశారని తెలిపారు. జగన్ రాయలసీమ బిడ్డ నని గర్వంగా చెప్పుకుంటారని, చంద్రబాబు ఆ మాట ఎందుకు చెప్పుకోలేరని ప్రశ్నించారు. రాయలసీమకు హైకోర్టు ను దూరం చేయడం, కడప ఉక్కు పరిశ్రమ పూర్తి చేయలేక పోవడం, కొప్పర్తిని తరలించడమే రాయలసీమ ద్రోహమని, అవి చేసింది చంద్రబాబే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, నాగేంద్రారెడ్డి, నాయకులు ద్వార్శల భాస్కర్ రెడ్డి, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

**రాయదుర్గం డిసెంబర్ 10 సూర్య న్యూస్** మానవ హక్కుల గురించి విద్యార్థులు ప్రతి ఒక్కరూ అవగాహనతో మెలగాలని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రఘురాంమూర్తి విద్యార్థులకు సూచించారు. మంగళవారం రాయదుర్గం మండలంలోని 74 ఉడేగోళం గ్రామంలో ఉన్న కేటీఎస్ డిగ్రీ కళాశాలలో మీటింగ్ హాల్ లో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వ హించిన ఉపాధ్యాయ సిబ్బంది. విద్యార్థులకు మానవ హక్కుల సమాజం లో ఏ విధంగా రూపుది ద్దుకుంటున్న విషయాలను ఉపాధ్యాయుల సంబోధించారు. సమాజం లో ఉన్న యువత, అన్ని వర్గాల ప్రజలు చిత్త శుద్ధితో మానవ హక్కుల ను తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్రం లో అన్యాయం అరికట్టాలంటే, ప్రజసౌమ్యంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలంటే మానవ హక్కులను తోనే సాధ్యం అన్నారు. మహిళకు ,పురుషులకు సమాన హక్కులు కల్పించాలన్న,పేదల బ్రతుకులు మారాలన్న , సమాజంలో విద్యార్థులు చదివిన చదువుకు సరైన ఉద్యోగం రావాలన్న,అధికారులకు పేదల పక్షాన నిలబడి పేదలకు సరైన న్యాయం జరగాలన్న, మానవ హక్కుల కమిషన్ ను సక్రమంగా ఉపయోగించుకోవాలన్నారు, సమాజం లో ప్రతి ఒక్కరికీ ప్రశాంతంగా,స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని, ఒక వ్యక్తి స్వచ్ఛంగా జీవించే హక్కును ఎవ్వరూ కూడా భంగం కలించ కుందన్నారు, విద్యార్థులు కాబోయే రేపటి పౌరులు అని ప్రతి ఒక్క విద్యార్థి తమ స్వేచ్ఛను వినియోగిస్తూ ఇతరుల స్వేచ్ఛను భంగం కలగకుండా ఇతరులకు సహాయ పడే విధంగా మెలగాలన్నారు,ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా శ్రీనివాసులు, అధ్యాపకులు డా లక్ష్మీనారాయణ, బాబు, దేవదాసు,రఘు, హరి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. నారాయణ, దొడ్డ నాగప్ప, కోదండరాములు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.






## కన్ను అత్యంత సున్నితమైనది జాగ్రత్తగా

## చూసుకోవాలి:డాక్టర్ స్నేహ వసంత

**గోపాలపురం డిసెంబర్ 10 సూర్యన్యూస్ :** మానవఅవయవాల్లో కన్ను దేహానికి దీపం కన్నుని అత్యంత జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, డాక్టర్ స్నేహ వసంత తెలిపారు. మంగళవారం మండలంలోని వాదాలకుంట గ్రామ సచివాలయంలో అకిర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్నేహ వసంత మాట్లాడుతూ మనిషి మనుగడకు కన్ను అత్యంతమైనదని అవయవాల్లో కన్ను కీలకమని, కంటి పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి ఆమె వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఈ ఉచిత క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,. వాదాల కుంట, వెదుళ్ళ కుంట గ్రామాలకు చెందిన 137 మంది కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షల నిర్వహించగా, 23 మంది కంటి శస్త్ర చికిత్సల కోసం రాజమండ్రి అకిరా ఆసుపత్రికి రిఫరల్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నకూటి మణెమ్మ, కార్యదర్శి ఎస్. చిన్న వెంకాయమ్మ, జొన్నకూటి శ్రీనివాసరావు, అకిరా కంటి ఆసుపత్రి సిబ్బంది రమేష్, రవి, టెక్నీషియన్లు పాల్గొన్నారు.



# కారుణ్య నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్

**మచిలీపట్నం డిసెంబర్10 సూర్య న్యూస్ :** ప్రభుత్వ విధుల పట్ల అంకితభావంతో పనిచేసి అధికారుల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. కలెక్టర్ మంగళవారం కలెక్టరేట్ లోని తమ చాంబర్లో అర్హత గల అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజే శారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంకితభావంతో అప్పగించిన విధులు నిర్వర్తించి, తాము పనిచేస్తున్న శాఖలో అధికారుల మన్ననలు పొందాలని కారుణ్య నియామకాలు పొందిన అభ్యర్థులకు సూచించారు.వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాలు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధంగా అర్హులైన 8 మంది అభ్యర్థులను ఉమ్మడి కృష్ణ జిల్లా పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖలలో నియమించారు. నియామకాలు పొందిన వారిలో వారి అర్హతలను బట్టి 5 మందిని జూనియర్ అసిస్టెంట్లుగా, ముగ్గురిని ఆఫీస్ సబార్డినేట్లుగా నియమించారు.



### 4వ జాబ్ మేళాను ప్రారంభించిన...

## నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల టౌన్ డిసెంబర్ 10 సూర్య న్యూస్** గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ ,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియం బొమ్మల సత్రం నందు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ మస్తాన్ వలి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శశికళ , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 2 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 80 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



# ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

**నంద్యాల టౌన్ డిసెంబర్ 10 సూర్య న్యూస్** నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్లో గల మానవ హక్కుల సంఘం రాయలసీమ జోన్ కార్యాలయంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పరివర్తన లైఫ్ సెంటర్లోని హెచ్ఐవి బాధితులకు ఆఫీసులో అన్నదాన కార్యక్రమం నిర్వహించి, వికలాంగులకు బెడ్ షీట్లు మరియు బీదవారికి చీరలు పంపిణీ చేశారు. మొత్తం సుమారు వందమందికి పైగా అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. నంద్యాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.ఎం.డి. ఫయాజ్ మాట్లాడుతూ, “సమస్య ఎక్కడున్నా ఎదుర్కొనేందుకు మానవ హక్కుల సంఘం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది. అన్యాయం జరిగినప్పుడు మా దగ్గరకు రావడానికి సంకోచించకండి. దయచేసి అధిక వడ్డీలకు గురై ఆత్మహత్యల ప్రయత్నాలు చేయకండి. మీ సమస్యలను మా వరకు తీసుకురావండి, అని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ దాల్ మిల్ అమీర్, రెడ్ క్రాస్ సొసైటీ డాక్టర్



దస్తగిరి, ఉస్మాన్, ఆత్మీయ సేవ ట్రస్ట్ స్వాతి గారు, డిజేబుల్ రైట్స్ సంస్థ అధినేత మస్తాన్ వలి, ఆర్ఆర్ పరివార్ సుధాకర్ రెడ్డి, గ్రీన్ సొసైటీ కిరణ్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ హుస్సేన్ వలి పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సభ్యులు అబ్రహం లింకన్, లీగల్ అడ్వైజర్ బాబు అంబేద్కర్, బాలాజీ,




హాజీ ప్రేమ్ రాజ్, సత్యం సింగ్, ఖాసిం, తౌసిఫ్, జయంత్, ముస్తకిం, అకమల్ హుస్సేన్, ఇర్ఫాన్, చిరంజీవి, షరీఫ్, మన్సూర్, ముషాహిత్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్మీనారాయణ...
# జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు (రూరల్), డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మండలంలోని ఫోటోగ్రఫీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు కమిటీ సభ్యులు మరియు ముఖ్యఅతిథిగా





ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర మాజీ ఎంపిటిసి శివప్ప అందరూ కలిసి ఎంతో ఘనంగా జరుపుకోవడం అదేవిధంగా వీరం దరికీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రత్యేక విందును ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేయించి స్వీట్లు పంచారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఫోటోగ్రఫీ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేకరీ గంగాధర, మాజీ ఎంపీటీసీ శివప్ప,వైస్ ప్రెసిడెంట్ బాలాజీ దుర్గా స్టూడియో మూర్తి హరీ ష్ రవి మారుతి బాలాజీ నాయక్ ప్రసన్న నరేష్ మూర్తి గణేష్, ఈశ్వర్,%చీదీఖ% రామాంజి మినరల్ వాటర్ మల్లికార్జున ఆనంద్ సతీష్ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు

**సంతకాల కోసం ఆందోళన చెందుతున్న రైతన్నలు**

**హొళగుంద డిసెంబర్ 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దారు కార్యాలయంలో 12 గంటలు దాటిన ఏ ఒక్క అధికారి కూడా కార్యాలయానికి హాజరు




కాకపోవడంతో కార్యాలయాల చుట్టూ రైతులు ప్రజలు విద్యార్థులు ప్రదక్షిణలు చేస్తున్నారు. దీంతో విసుకు చెందిన రైతన్నలు విద్యార్థులు అసలు కార్యాలయాలకు అధికారులు వేళాపాళా లేకుండా రావటం ఏంటని, అసలు అధికారులు రాకుండా ఉన్నప్పుడు కార్యాలయాలు ఎందుకు తెరవాలని వారు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఆధార్ కార్డులో సవరణలు, అలాగే పుట్టిన ధ్రువీకరణ పత్రాలను పొందటం కోసం వీఆర్వో, ఆర్ఐ, డిటి ,తహసిల్దార్ల సంతకాల కోసం తమ రోజువారి పాఠశాల,కళాశాలకు దుమ్మా కొట్టి మరీ తాసిల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అధికారులు లేక తాము అటు తాము వచ్చిన పనులైన జరుగుతాయా లేదా పాఠశాల కళాశాలకు వెళ్దాం అనుకుంటే కూడా పనులు కాక విసిగి వేసారి పోతున్నారని విద్యార్థులు వాపోతున్నారు. అయితే కూలీ పనులు పాఠశాల పనులు వదిలి కార్యాలయాల చుట్టూ తిరిగితే ఇక్కడ మాత్రం అధికారులు లేక కార్యాలయాలు వెలవెల పోవటంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని బిజెపి మండల కార్యదర్శి ప్రసాద్ అన్నారు. దీనిపై తహసిల్దారు సతీష్ కు ఫోన్ లైన్ ద్వారా వివరణ కోరగా... ఆయన మాత్రం రెవిన్యూ సదస్సులు ఉన్నాయని అందుకే సిబ్బంది కాస్త ఆలస్యంగా వస్తారని నేటి నుండి ఎలాంటి అలసత్వం వహించకుండా కార్యాలయంలో అధికారులు ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు వీరేష్ ,గాదిలింగ, ఎస్ఎఫ్ఐ నాగరాజు, పెద్దహ్యాట మల్లయ్య, తదితర గ్రామాల రైతులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరుసు ఉత్సవాలను...
# విజయవంతం చేద్దాం

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో



అహలే సున్నతుల్ జమాత్ ఉపాధ్యక్షులు ఇద్రిస్,అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పెనుగొండలో వెలసిన సయ్యద్ బాబా ఫక్రుద్దీన్ 752 ఉరుసు మహోత్సవాలను అందరూ కలిసి విజయవంతం చేయాలని పలువురు ముస్లిం పెద్దలు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని గౌసియా మసీదు ఆవరణంలో ఉరుసు మహోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీ నుంచి ఉరుసు మహోత్సవాలు ప్రారంభమవుతున్నాయి అన్నారు. ఇందులో భాగంగా 13వ తేదీ శుక్రవారం 37వ జాతీయ సమైక్యత సెమినార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సెమినార్ కు రాష్ట్ర మంత్రులతో పాటు దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు పాల్గొనడం జరుగుతుందన్నారు. అదే రోజు తెల్లవారుజామున దర్గా పీఠాధిపతి తాజ్ బాబా పవిత్ర గ్రంథాన్ని బాబా వారికి సమర్పించడం జరుగుతుందన్నారు. రెండవ రోజు గొప్ప ఖవ్వాలి సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 14వ తేదీ శనివారం రాత్రి ఖవ్వాలి, ఆదివారం తెల్లవారు జామున ఆసాయే ముబారక్, 15వ తేదీ సోమవారం ఖవ్వాలితో పాటు వివిధ కార్యక్ర మాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 22వ తేదీ వరకు ఉరుసు ఉత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్ర తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌసియా మసీదు నిర్వాహ కులు ఫారూఖ్ సేట్, అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్,అహలే సున్నతుల్ జమాత్ ఉపాధ్యక్షులు ఇద్రిస్, కోశాధికారి షబ్బీర్, మౌలానాలు, గౌసియా మద్రాస విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గం సమస్యలపై జనసేన ఆరా

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం లో ఎన్నో ఏళు ్లగా తలచిన సమస్యలపై జనసేన పార్టీ తాలూకా ఐటి కోఆర్డినేటర్ రంజిత్ కుమార్ జిల్లా



జనసేన పార్టీ నాయకులకు విన్నవించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన నియోజకవర్గంగా ఉందని, అలాంటి వెనుకబడిన నియోజకవర్గాన్ని కూటమి ప్రభుత్వం హయాంలోనైనా అభివృద్ధి పరచాలని ఆయన కర్నూలు జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్త సురేష్, చింత సురేష్ బాబు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు మంజునాథ్లను మర్యాదపూర్వకంగా కలిసి సాలూరు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలి..!

**అధికారుల తీరుపై స్థానిక ప్రజలు ఆగ్రహం..?**

**అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..నిర్లక్ష్యం ఎవరిది బాధ్యులెవరు...?**

**రాయదుర్గం డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండ దంతో కాలువల్లో ఎక్కడికక్కడ మురుగు







పేరుకు పోతోంది. కొంతనపల్లి గ్రామంలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని ఆ గ్రామస్థులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నా రు. గ్రామంలో డ్రైనేజీలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మురుగు నీరు నిల్వ ఉండిపోతుందని, దీంతో పలు రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ డ్రైనేజీ కాలువల గుండా మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీ కాలువనుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడుఎలాంటి రోగాల బారిన పడాల్సివస్తుందోనని గిరిజనులు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. తండాలో నివసించే ప్రజలు ఇళ్లముందు కాలువల్లో మురుగు నీరు ఉన్నప్పటికీతమ తలరాతలు ఇంతేనని గడుపుతూవస్తున్నారు. దుర్వాసన వెదజల్లు తుండటంతో అనేక మందికిరోగాల భారిన పడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండటంతో మలేరియా,ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతానేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు నిండి దోమల వ్యాప్తికి వృద్ధి చెందుతుంది. ఈ అస్తవ్యస్త డ్రైనేజీ కారణంగా స్థానికులు ప్రతి రోజూ మురుగు నీటి మధ్య సహజీవనం సాగిస్తున్నారు. దీంతో రోగాలకు గురవుతున్న పరిస్థితులు దాపరిస్తున్నాయి. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఎవరైనా ప్రజలు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందడానికి ఈ ఘటనే నిదర్శనం. పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి పారిశుధ్య పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పార్టీ కోసం కష్టపడితే కచ్చితంగా
# గుర్తింపు ఉంటుంది

**కాలువ సర్పంచిగా వెంకటేష్**

**పామిడి డిసెంబర్ 10 సూర్య న్యూస్** గుంతకల్లు నియోజకవర్గం సంబంధించి కాలువ ఎలక్షన్ జరుగగా ఏకగ్రీవంగా పామిడి మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన



వెంకటేష్ ని ఎంపిక చేసిన సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి కూటము నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు గుంతకల్లు నియోజకవర్గం లో గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే అయిన తర్వాత పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం చేస్తానని ఎన్నికల సమయంలో చెప్పినప్పుడు ఇచ్చిన మాట కోసం ఎవరు ఎన్ని దుష్ప్రచారాలు చేసిన నేను అందరికీ న్యాయం చేస్తానని మాట కోసం కట్టుబడినటువంటి గుమ్మనూరు కుటుంబ సభ్యులు కచ్చితంగా న్యాయం చేశారు అనంతరం ఆర్ఆర్ రమేష్ కాలవ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుంది ఎందుకంటే గతంలో ఎంతోమంది శాసనసభ్యులు వచ్చిన కేవలం అగ్రకులాలకు మాత్రమే పదవులు ఉండేవి ఇప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అందరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతోనే అందరికీ పదవులు వస్తున్నాయి ఇలాంటి నాయకుడు ఉండటంవల్ల అందరికీ న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ నాయక్ పల్లె శ్రీనివాసులు రమేష్ నాయక్, ఎదురూరు భాస్కర్, మల్లేశ్వర్ రెడ్డి, మురళి సుంకప్ప, హమాలీ గోపాల్, ఆనంద్ భార్గవ్ వడ్డే ఆనందు, సుదర్శన్, అయ్యప్ప, నారాయణస్వామి, నల్లప్ప, లక్ష్మన్న తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తండ్రి పేరుతో సేవలు అభినందనీయం

**ఎస్ఐ సతీష్ కుమార్**

**గోపాలపురం డిసెంబర్ 10 సూర్య న్యూస్:** తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో మద్దిపాటి గంగరాజు సేవలు అందించడం అభినందనీయమని ఎస్ఐకే సతీష్ కుమార్. అన్నారు.



మంగళవారం మండలంలో స్థానిక పోలీస్ స్టేషన్ కు దివాంగత మద్దిపాటి. సత్య నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మద్దిపాటి. గంగరాజు ఇన్వేటర్ ఎస్పై కు పోలీస్ స్టేషన్ లో అంద జేశారు. ఈ సందర్భంగా దాత మద్దిపాటి .గంగరాజు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు మా నాన్న పేరుమీద ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తానని, గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు దుస్తులు అందించాలని తెలిపారు. ఎస్ ఐ కే సతీష్ కుమార్ మద్దిపాటి. గంగరాజు అందించే సేవలను అభినందించారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్
# కమిటీ సభ్యుల సమావేశం

**గుంతకల్లు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** కళ్యాణార్థం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం భక్తుల చెంతకే భగవంతుడు ధర్మ రథం ద్వారా ధర్మ కార్యాన్ని



నిర్వహించాలని మద్దికేర గ్రామ పెద్దలు యువతీ యువకులు మహిళలు ప్రతి ఒక్క హిందూ కుటుంబాలన్నీ పాల్గొని లక్ష్మీనారాయణ స్వామి కృప కటాక్షాలు పొందాలని కోరుచున్నామనీ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మద్దమ్మ అవ్వ ఆలయ పెద్దలు రాజన్న ,నీలకంఠ రాయుడు మాట్లాడుతూ....చాలా మంచి పుణ్య కార్యం నీ దైవ సేవకు మా వంతు సహకారం అందించి ఆలయం నందు కళ్యాణ మహోత్సవం మహాద్భుతంగా జరిగేలా చేస్తామన్నారు. మాధవ కాలేజ్ జై శ్రీరామ్ ట్రస్ట్ విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ సభ్యులు మాట్లాడుతూఅంగరంగ వైభవంగా కళ్యాణము ఊరేగింపు గ్రామోత్సవం పిల్లల సాంస్కృతి కార్యక్రమాలు కోలన్నలు ,చెక్కభజనలు, తప్పట్లు, తాళాలతో మహా అద్భుతంగా చేస్తామన్నారు. అనంతరం తలారి పరుశు రాముడు మాట్లాడుతూ... కసాపురంలో వెలసిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం త్రేతాయుగములో శ్రీరామచంద్రుడు ఆంజనేయ స్వామి ఇచ్చిన మాటతో వెలసిన దేవస్థానంఆంజనేయ (కసాపురం పూర్వ నామం)కశ్యకపురం నందు నీకు నెట్టికంటి అనే క్షేత్రం ఏర్పడదును అనగా నాకెందుకు స్వామి నీవు లేని క్షేత్రం మీ పాదాలే శరణం అనగా నేను ఎక్కడికి పోతాను అంజనేయ తూర్పు ఉత్తర ఈశాన్య దశన మీ తల్లి సీతమ్మ లక్ష్మీ గాను నేను నారాయణుడిగా వస్తానని ఇచ్చిన మాటతో వెలిసిన దేవస్థానం ఎంతో విశిష్టతలతో నిర్మితమైన ఆలయం ప్రతి నిత్యము నిత్య అన్న ప్రసాద వితరణ జరగడం పీఠాధిపతులు చెప్పిన విధంగా ధర్మ రథం ద్వారా భక్తుల చెంతకే భగవంతుడు అనే ఈ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ ఆ గ్రామంలో ఉన్న దుష్టశక్తులు కీడు దోషాలు తొలగిపోయి పాడిపంటలతో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు అష్ట ఆయురారోగ్యాలు అందరికీ కలువుతాయని ఆ దైవ నిర్ణయంతో మొట్టమొదటిసారిగా మద్దికేర శ్రీ మద్దమ్మవ్వ ఆలయం నుండిఈ గ్రామం ప్రారంభిస్తున్నాం ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక్కొక్క గ్రామం లో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవం జరుగతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ధనుంజయ ,పాత్రికేయ మిత్రులు తిక్కన్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, ఆలయ అర్చకులు నందకిషోర్ స్వామి ,ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శంకర్, సుదర్శన్ ,సంధ్య ,భూషణ్, జానికమ్మ ,విజయలక్ష్మి సేవ సమితి మహిళలు జయరామిరెడ్డి మురళి గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**రాయదుర్గం డిసెంబర్ 10 సూర్య న్యూస్**




పట్టణ శివారులలో బళ్లారి రోడ్డు వద్ద రైల్వే స్టేషన్ కి సమీపంలో టి వీరాపురం చెందిన, గంగాధర, (29) అనే వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం తెల్లవారుజామున అటువైపుగా వెళ్లిన రైల్వే సిబ్బంది ట్రాక్ పై మృతదేహాన్ని గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. అర్ధరాత్రి సమయంలో రైలు కిందపడి ఉండవచ్చని రైల్వే పోలీసులు తెలిపారు.

# ట్రైకార్కు పూర్వ వైభవం తెస్తాం

**60 శాతం రాయితీపై ఎన్ ఎస్ టి ఎఫ్ డి సి రుణాలు...రూ.7 కోట్లతో యూనిట్లు మంజూరుకు ప్రతిపాదనలు...ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు**

**పాడేరు డిసెంబరు 10సూర్య న్యూస్:** ప్రభుత్వ పథకాలను గిరిజన పేదలకు అందించి ట్రైకార్కు పూర్వ వైభవం తెస్తామని ట్రైకార్ చైర్యన్ బొరగం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఏజెన్సీలో పర్యటనలో భాగంగా ఐటిడి ఏ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్ ఎస్ టి సి ఎఫ్ డిసి ద్వారా గిరిజనులకు 54 యూనిట్లు మంజూరు చేయడానికి రూ. 7 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. గిరిజన యువతకు బొలేరో, ఇన్నోవా, స్విఫ్ట్ వాహనాలకు రుణాలు అందిస్తామని చెప్పారు. 60 శాతం రాయితీపై స్వయం ఉపాధి పథకాలు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. లబ్ధిదారులు గతం తీసుకున్న రుణాలను నూరు శాతం తిరిగి చెల్లించాలని చెప్పారు. ఒబి ఎం ఎం ఎస్ రుణాలు తిరిగి పునరుద్దరిస్తామని చెప్పారు.పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈ శ్వరి మాట్లాడుతూ గిరిజన రైతులు వ్యవసాయ యంత్రాలను మైదాన ప్రాంతం నుండి తీసుకుని వచ్చి వ్యవసాయం




చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ యంత్రాలకు గంటలు లెక్కన అద్దెలు చెల్లిస్తున్నారని అన్నారు. గిరిజన రైతులకు వ్యవసాయ యంత్రాలను ట్రైకార్ నుండి మంజూరు చేయాలని కోరారు. ట్రైకార్ డైరెక్టర్ పాంగి రాజా రావు మాట్లాడుతూ ఏజెన్సీలో పిప్పళ్లు సాగును ప్రోత్సహించాలని అన్నారు. ట్రైకార్ నుండి గతంలో మంజూరు చేసిన యూనిట్లను రివ్యూ చేయాలని కోరారు. ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో అమలు చేస్తున్న కాఫీ, విడివికెలు, గోకుల షెడ్ల నిర్మాణాలు వన్న్ వికాస కేంద్రాల ఉత్పత్తులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ట్రైకార్ చైర్మన్ ముందుగా మోద కొండమ్మ అమ్మవారిని సందర్శించు కున్నారు. ఆలయ లాంఛనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పి. ఎం. ఆర్.సి భవనంలో ఐటిడి ఏ పి ఓ పుష్పగుచ్ఛం అందజేసారు. ఆతరువాత కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ను చైర్మన్ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సమావేశంలో ట్రైకార్ డైరెక్టర్లు బొర్రా నాగరాజు, కూడ కృష్ణారావు, ఎస్. లావణ్య, అనూరాధ, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు కె. వేణుగోపాల్, జి. దేవిడ్ రాజు, ఐటిడి ఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ జవహార్ కుమార్ తదతరులు పాల్గొన్నారు.

## నీటి సంఘం ఎన్నికలు రహస్య
# ఓటింగ్ విధానంతో జరపాలి

**అధికార పార్టీ నాయకులు ఓటర్లను భయపెట్టే అవకాశం ఎక్కువ ఉంది**

**చిప్పగిరి ఎంపీపీ దంపతులు హేమలత మారయ్య**

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** డిసెంబర్ 14 న జరగబోయే నీటి సంఘం ఎన్నికలను రహస్య ఓటింగ్ విధానంతో నిర్వహించాలని, అలా చేయకపోతే





ఓటర్లను అధికార పార్టీ నాయకులు భయపెట్టే అవకాశం ఎక్కువ గా ఉంటుందని చిప్పగిరి మండలం ఎంపీపీ దంపతులు జూటూరు హేమలత మారయ్యలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషను పత్రికాముకంగ కోరారు. మంగళ వారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 14 న నిర్వహించే నీటి సంఘం ఎన్నికల్లో బహిరంగ ఓటింగ్ విధానాన్ని నిర్వహించకుండా, రహస్య ఓటింగ్ విధానం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను, సంబంధిత అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. చిప్పగిరి మండలం ఒక మారుమూల ఫ్యాక్షన్ మండలమని, ఇలాంటి మండలంలో బహిరంగంగా నీటి సంఘం ఎన్నికలకు రైతులు చేతులెత్తి గొడవలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. దీంతో రైతులు ఎవరు వచ్చి బహిరంగంగా చేతులెత్తురని, అధికార పార్టీ నాయకులకు భయపడతారని తెలిపారు. రహస్య ఓటింగ్ విధానం అయితే రైతులు ఓటింగ్ లో పాల్గొంటారని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవచూపి రహస్య ఓటింగ్ విధానం ద్వారా చిప్పగిరి మండలంలో నీటి సంఘం ఎన్నికలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాల్ స్వామి, లింగన్న, ఓలప్ప, తదితర లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలి

**రాష్ట్ర ఆర్థికశాఖ, నంద్యాల జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు ఎపియుడబ్లుజె వినతిపత్రం**

**నంద్యాల డిసెంబర్ 10 సూర్య న్యూస్** జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థికశాఖ, నంద్యాల జిల్లా ఇన్చార్జి పయ్యావుల కేశవ్ కు ఎపియుడబ్లుజె నాయకులు




వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాలకు విచ్చే సిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను ఎపియు డబ్లుజె రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు బాబు, ఉస్మాన్ భాష, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబులు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న జర్నలిస్ట్ లకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రెస్ క్లబ్ కోసం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కు స్థలాన్ని కేటాయించాలని, జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో రాయితీ కల్పించాలని, జర్నలిస్టుల మీద దాడులకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు తీసుకురావాలని కోరారు. అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్దన్ రెడ్డి,ఎన్ఎండి ఫరూక్ లు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## గిరిజన యువతకు స్వయం ఉపాధి యువత కు శిక్షణ,
# స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలి

**ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావుకి బీజేపీ నేతలు వినతి**

**పాడేరు డిసెంబర్ 10 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ట్రైకార్ ద్వారా యువత కు ఉపాధి శిక్షణ, స్వయం ఉపాది రుణాలు,గిరిజన ప్రాంతాల్లో కాఫీ, మిరియాలు, పసుపు ఆర్గానిక్




పంటలుకు ప్రోత్సాహకాలు అందించాలని, గిరిజన ప్రాంతాల్లో ఇక్కడి పంటలకు ఇక్కడే పరిశ్రమ లు కు ట్రైకార్ ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకోవాలని బీజేపీ నేతలు ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు ను బీజేపీ నేతల బృందం కలసి కోరారు, మంగళవారం ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు పాడేరు పర్యటన లో శ్రీ మొదకొండమ్మ అమ్మవారి గుడివద్ద ఘనంగా దుస్సాలువ పుష్పగుచం ఇచ్చి ఘనంగా సన్మానించారు,బీజేపీ నేతలు, ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు,బీజేపీ మండల అధ్యక్షుడు పాంగి రవి చంద్ర, మూడవ సింహాచలం వారితో టీడీపీ యువ నేత పాండు రంగ స్వామి ఐటీడీఏ అధికారులు టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కొవ్వూరు లో రెండు ఇసుక లారీలు సీజ్

**10 మెట్రిక్ టన్నులు ఇసుకను అధికంగా లోడింగ్**

**ఆర్డీవో రాణి సుస్మిత**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 10 సూర్య న్యూస్:** బల్లిపాడు నుంచి ఏలూరుకు అధిక లోడ్ తో వెళుతున్న రెండు ఇసుక లారీలను సీజ్ చెయ్యడం జరిగిందని రెవిన్యూ





డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలియ చేశారు. మంగళవారం కొవ్వూరు సమీపంలో అధిక లోడ్ తో వెళుతున్న రెండు లారీలను గమనించి, రికార్డులు పరిశీలించడం జరిగిందన్నారు. సదరు ఇసుక లారీలలో నిర్దేశించిన పరిణామం కంటే 10 మెట్రిక్ టన్నులు ఇసుకను అధికంగా లోడింగ్ చేసి, ఏలూరు కు వెళుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత లారీ యజమానులు పై, ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చెయ్యవలసినదిగా కొవ్వూరు స్టేషను అధికారిని ఆదేశించడం జరిగిందనీ ఆర్డీవో తెలిపారు. వాహనాల్లో ఇసుక రవాణా చేసే సమయంలో నిర్దేశించిన లోడ్ కి మించి ఇసు క రవాణా చేస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ తనిఖీలో ఎమ్మార్వో ఎమ్. దుర్గా ప్రసాద్, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పించిన అన్ని సదుపాయాలను...
# దాతలు ఇచ్చిన సహాయంను ఉపయోగించుకోవాలి

**శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్** పెనుగంచిప్రోలు కె.వి.ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లేపల్లి సుధానంద్ ఏర్పాటు చేసిన సోమవారం 10వ తరగతి భౌతిక రసాయన శాస్త్రము అవగాహన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు కె.జలజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లేపల్లి సుధీర్ బాబు జిల్లేపల్లి సుదానంద్ వారి వితరణతో జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ బాల్య దశ లోనే చదువు పట్ల ఆసక్తి ఉండాలని సబ్జెక్టులలో ఫిజికల్ సైన్స్ కష్టం అనే అభిప్రాయం ఉంటుందని వాటిని నివారించడానికి ఫిజిక్స్ ఉపాధ్యాయులు చేసే ఈ ప్రయత్నం విద్యార్థులకు ఉపయోగమని అన్నారు. డాక్టర్ చదువుకోవాలంటే నీట్ ఎగ్జాం లో ఫిజికల్ సైన్స్ పాత్ర ఎక్కువ అని తెలిపారు. ఈ కార్యక్రమమునకు గెస్ట్ స్పీకర్ గా వచ్చిన శ్రీనివాసరావును ఎమ్మెల్యే



అభినందించారు. సుధీర్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ పై కూడా దృష్టి సారించాలని చెప్పారు మెటీరియల్ తయారు చేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు ఎం శ్రీనివాసరావును ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. సోదరుడు సుకుమార్ పై, తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏసురత్నం, నాగరత్నమ్మ సుధీర్ బాబు సుదానంద్ లకు ఉన్న అభిమానాన్ని ప్రశంసించారు. ముక్కా సత్యానారాయణ నిర్వాహకులుగా వ్యవహరించారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు జామా మోహన్ రావు, సొంగా ప్రసాద్ లు మిద్దె శ్రీనివాసరావును సత్కరించారు. పదో తరగతి విద్యార్థులు 84 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే జలజ సుధీర్, బాబుసుధాకర్, ఎస్ఐ అర్జున్, నూతలపాటి కృష్ణ, పచ్చల సునీల్ కుమార్, వేగినేటి రమణ, రాము, మాస్టారు తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతులను
# గాలికి వదిలేసింది

**-మాజీ శాసన సభ్యులు చిర్ల**

**అన్నదాతకు అండగా వైయస్ఆర్ సీపీ పేరుతో పోస్టర్ ను ఆవిష్కరించిన నేతలు**

**ఆత్రేయపురం డిశంబర్ 10సూర్య న్యూస్ :** రాష్ట్రంలో గిట్టుబాటు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతూ ఈ నెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ




అధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ 'అన్నదా తకు అండగా వైయస్ఆర్ సిపి' పేరుతో రూపొందించిన పోస్టర్ ను రావులపాలెం మండలం రావులపాలెం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో కొత్తపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసింది అన్నారు. ఈ రాష్ట్రంలోని రైతులకు అండగా నిలిచేందుకు, ధాన్యం కొనుగోళ్ళలో ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి, రైతులకు న్యాయం చేసేందుకు ఈ నెల 13న రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైయస్ జగన్ పిలుపునిచ్చారు అని అన్నారు . రాష్ట్రంలో రైతుల పరిస్థితి అతి దారుణంగా ఉందనీ ఈ ఏడాది అకాల వర్షాలు, వాయుగుండాల వల్ల రైతుల పంట దిగుబడి ఇరవై నుంచి ముప్పై బస్తాలకే పరిమితం అయ్యింది అన్నారు .చివరికి ఆ ధాన్యంకు కూడా గిట్టుబాటు ధర కల్పించలేని దుర్మార్గమైన పరిస్థితిని ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది అని అన్నారు. పౌరసరఫరాలశాఖ మంత్రి మనోహర్ రైతుల వద్దకు వెళ్ళి ఇచ్చిన హామీలు నిజమని నమ్మిన రైతులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా, మెసేజ్ చేసినా పట్టించుకున్న వారే లేరు అని అన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మద్దతు ధర కన్నా ఎక్కువకే రైతులు ధాన్యం అమ్ముకున్నారు అని జ్ఞాపకం చేశారు.నేడు ఇన్ పుట్ సబ్సిడీ లేదు, ఈ క్రాస్ అసలే లేదు. ఈ పరిస్థితిలో రైతుకు అండగా వైయస్ఆర్ సిపి ఉందనే నమ్మకం ప్రజలకు వుందని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని ఈ పరిస్థితులకు నిరసనగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ వద్దకు వెళ్ళి వినతిపత్రాలు సమర్పించబోతున్నాం అని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమం లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమం లో సర్పంచ్ లు ఎంపీపీ లు జెడ్పీటీసీ లు , వైసీపీ ముఖ్య నాయకులు పాల్గోన్నారు.

## సంత మార్కెట్లోని షాపింగ్ కాంప్లెక్స్ లోని అంగళ్లు వచ్చేనెల నుండి స్వాధీనం

**- పత్తికొండ డిపిఓ వీరభద్రప్ప**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్:** ఆలూరు సంత మార్కెట్లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను వేలంలో దక్కించు కున్న వారికి వచ్చేనెల నుండి దుకాణాలను స్వాధీన పరుస్తామని పత్తికొండ డిపిఓ అధికారి



వీరభద్రప్ప అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సంత మార్కెట్లోని షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. వచ్చేనెల 1వ తేదీన దుకాణాలను స్వాధీనం చేస్తామని అదే రోజు మిగిలిన అద్దె మొత్తం చెల్లించిన వారికి దుకాణాలు స్వాధీనం చేసి వారికి కేటాయిస్తామన్నారు. అద్దె మొత్తం చెల్లిస్తేనే దుకాణాలు స్వాధీనం చేస్తామని అలా చెల్లించని యెడల వారికి కేటాయించిన షాపును రద్దు చేయడంతో పాటు డిపాజిట్ ను కూడా వెనక్కు ఇవ్వమని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట ఈవో ప్రభాకర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గోకవరం టౌన్ ఎస్సీ సెల్,
## మరియు సచివాలయం 3 కన్వీనర్ పదవికి
# మందపాటి సతీష్ కుమార్ రాజీనామా

**తూర్పుగోదావరి /గోకవరం డిసెంబర్10 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి గోకవరం టౌన్ ఎస్సీ సెల్, మరియు సచివాలయం 3 కన్వీనర్ పదవికి మందపాటి సతీష్ కుమార్ రాజీనామా చేసారు. మంగళవారం స్థానిక తంటికొండ రోడ్డులోని సీఎండీ కే ఎస్ పీవీ లే అవుట్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన రాజీనామాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా వ్యక్తిగత కారణాలు ఇబ్బందుల వల్ల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.




రాజీనామా లేఖను జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తోట నరసింహం, గోకవరం మండల కన్వీనర్ పాటి రాంబాబు పంపించడం జరిగిందన్నారు. నేను రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం దళిత నాయకుడు వరసాల ప్రసాదే అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పదవికి ఇటీవలే వరసాల ప్రసాద్ రాజీనామా చేయడం జరిగిందని, ఆయన బాటలోనే తాను కూడా నడవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. దళితులు, పేదలకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రతినెలా దళితులకు ఉచితంగా బియ్య పంపిణీ చేస్తున్నారని, వైద్యం పరంగా ఆర్థిక సహాయం అందిస్తూ, దళితులకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి సాయం చేస్తున్నారన్నారు. ఆయన ద్వారా దళితులకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో కంబాల శ్రీనివాసరావు వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం దళిత నాయకుడు వరసాల ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజు కోట్లు ఆస్తులు ఉన్న ఎవరికి కూడా ఆపదలో ఉన్నవారికి చిన్న సాయం కూడా చేయడం లేదని, కంబాల శ్రీనివాసరావు ఒక్కరే తన సొంత డబ్బులను పేదల అభ్యున్నతకు ఖర్చు చేస్తున్నారని కొనియాడారు.. దళితులు ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే తక్షణమే స్పందించి వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నారన్నారు ఆయన వెంట దళితులందరూ నడవడానికి నిర్ణయించుకున్నామని తెలిపారు.. అనంతరం దళితులు కంబాల శ్రీనివాసరావుని పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో దళితులు మందపాటి నాగేంద్రుడు, చెక్కాల చంటి, కిషోర్, పాపారావు, మచ్చ బుజ్జి, మందపాటి గౌతం, హర్ష, మందపాటి లోకేష్, సీత తదితరులు పాల్గొన్నారు.

## అల్పపీడనం పట్ల జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన
# జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**కర్నూలు డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** అల్పపీడనం పట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 11,12 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని సంసిద్ధం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్%-%08518 277305 ను



ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు..ముఖ్యంగా వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకో వాలని, వీలయితే వరి, పొగాకు పంటలు సాగు చేసిన రైతులు పంటకోతలను వాయిదా వేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో 14వ వార్డు విలియంపేటలో వార్డు నాయకులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతో కష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం 100 రూపాయలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.ప్రతి టిడిపి కార్యకర్త విధిగా 100 రూపాయలు కట్టి సభ్యత్వ నమోదు చేసుకుంటే




ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయల బీమా వర్తిస్తుందని అలాగే సాధారణంగా మరణిస్తే ఎవరికైనా సరే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ ముందుచూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నకరికంటి వెంకటి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మల్లెల కొండ, మాజీ కౌన్సిలర్ మారేపల్లి సౌరి జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడుమారేపల్లి భాష వార్డ్ అధ్యక్షుడు మల్లెల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ కు హాజరైన

# ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం డిశంబర్ 10సూర్య న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం సి డబ్ల్యు ఎస్ గ్రౌండ్ లో జరిగిన మండల పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకు స్థానిక




ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి,సమాధానాలు కలుగజేసిన క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అందరూ జరుపుకునే క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ అండగా ఉంటామని సత్యానందరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, త్సామా బాబు, బూసి జయలక్ష్మి భాస్కరరావు,బండారు బులితాత,బండారు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలో

# రజిత పథకం సాధించిన లావణ్య కి సన్మానం

**మిర్యాలగూడ టౌన్ డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మిర్యాలగూడలో ఫోటోగ్రాఫర్ గా విధులు నిర్వహిస్తున్న జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు గోపి కూతురు మిర్యాలగూడ




మండలానికి చెందిన తుంగపాడు ఆదర్శ విద్యాలయం విద్యార్థిని లావణ్య ఇటీవల హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్17 బాక్సింగ్ పోటీలలో రజిత పథకం సాధించిన సందర్భంగా చిన్నారి ఇంకా మరిన్ని పథకాలు పొందాలని ఆకాంక్షిస్తూ జనయేత్రి ఫౌండేషన్ ద్వారా చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజ్ బాబా మాట్లాడుతూ ఆడపిల్లలు అబలలు కాదు వాళ్లకి తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇస్తే వాళ్లు అన్ని రంగాల్లో ముందుంటారు. ఆడపిల్ల అంటే పెళ్లి చేసి పంపిస్తే ఇంట్లో పనులు చేసుకుని ఉండే వాళ్ళు అని ఆలోచించకుండా వారి యొక్క ప్రతిభను గుర్తించి ఆయా రంగాల్లో వారిని ప్రోత్సహిస్తే వారు. సమాజానికి దేశానికి ఎంతో మంచి పేరు తీసుకొస్తారని అన్నారు.ఆణిముత్యాలని వెలికి తీసి వారిని ప్రోత్సహించడం వల్ల సమాజానికి దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జనయేత్రి ఫౌండేషన్ భావిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని జనయేత్రీ ఫౌండేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, జనయేత్రి ఫౌండేషన్ సభ్యులు జరిన,సోఫియా,లావణ్య,గోపి,యాదగిరి,షాహిర్,లావణ్య,కొలిమిరామకృష్ణ,నాగయ్య,రాఘవ,సీతారాం, అమీర్ అలీ,రఫీ,తదితరులు పాల్గొన్నారు.

### ఇబ్బడి ముబ్బడిగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీలు చేయాలని

# ఈవోకు డివో డిఎల్పిఓ ఆదేశం



**కర్నూలు బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం స్థానిక పంచాయతీ పరిధిలో ఇబ్బడి ముబ్బడిగా ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను పంచాయతీ ఈవో తనిఖీలు చేసేందుకు నిర్వాహకులకు నోటీసులు ఇవ్వాలని పత్తికొండ డిఎల్పిఓ వీరభద్రప్ప ఈవో ప్రభాకర్ రావు ను ఆదేశించారు. మినరల్ వాటర్ ప్లాంట్లకు కచ్చితంగా ప్రభుత్వ అనుమతులు అవసరమని అలాగే ఐఎస్ఐ ట్రేడ్ మార్కు ఉన్న యంత్రాలతోనే మినరల్ వాటర్ ప్లాంట్ లు నడపాలని నిర్వాహకులకు వారు తెలియజేయమన్నారు. అలాగే పంచాయతీ కు ఎంత ఫీజు చెల్లిస్తున్నారో అనే విషయాలపై కూడా నోటీసులను అందించి పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని అలాగే అనుమతులతోనే వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని వారు అన్నారు.

## గరికపాడు చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఎక్సైజ్ కమిషనర్

**జగ్గయ్యపేట డిసెంబర్10 సూర్యన్యూస్** పట్టణంలోని తొర్ర గుంటపాలెం ఎక్సైజ్ స్టేషన్ ను, గరికపాడు అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను మంగళవారం ఎక్సైజ్ కమిషనర్



నిశాంత్, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ శర్మతో కలిసి పరిశీలించారు.తెలంగాణ నుంచి అక్రమంగా వచ్చే మద్యాన్ని నియంత్రించడంలో కట్టు దిట్టంగా వ్యవహరించాలని చెక్ పోస్ట్ వద్ద నిఘాను పెంచాలని ఎక్సైజ్ అధికారులకు వారు సూచించారు. మద్యం అమ్మకాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట ఎక్సైజ్ డీసి శ్రీనివాస్, ఏఇఎస్ స్థానిక అధికారులు ఉన్నారు.

## సుస్థిర లక్ష్యాలు సాధించండి : విద్యారమ

**కొడవలూరు డిసెంబర్ 10 సూర్యన్యూస్** ప్రభుత్వం నిర్దేశించిన సుస్థిర లక్ష్యాలు సాధించాలని జడ్పీ ముఖ్య కార్యదర్శి విద్యారమ చెప్పారు. ఆమె మంగళవారం నాడు




కొడవలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అభివృద్ధి సుస్థిర లక్ష్యాల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరిక నిర్మూలన కొరకు గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పన ప్రజలకు వైద్య ఆరోగ్య ఉపాధి వసతులు కల్పించడం కొరకు ప్రభుత్వం వారు నిర్దేశించిన సుస్థిర లక్ష్యాలను సాధించే విధంగా గ్రామపంచాయతీలు అడుగులు వేయాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికలు తయారుచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ,మండల స్థాయి అధికారులు, శిక్షణ ట్రైనర్లు పాల్గొన్నారు.

# పి వెంగన్న పల్లెలో రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా చేసుకోవాలి

### పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారులు

**యాడికి డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మండలంలోని పి. వెంగన్నపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి గుత్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకట రాముడు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వెంకట రాముడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద జొన్న మరియు పప్పు శనగ పంటలకు పంట భీమా తప్పకుండా చేసుకోవాలని అందుకు కావాల్సిన పంట సాగు పత్రం రైతు సేవ కేంద్రంలో తీసుకోవాలని అన్నారు. పంట భీమా చేసుకోవడానికి చివరి తేది







తెలియజేశారు. జొన్న పంటకు ఎకరాకు రూ.315/-, పప్పు శనగ పంటకు రూ.450/- ఎకరాకు ప్రీమియం చెల్లించాలి 15.12.2024 అని అలాగే పప్పు శనగ పంట పొలాలను పరిశీలించారు. పప్పు శనగ పంటకు ప్రస్తుతం వేరు కుళ్ళు తెగులు వ్యాపించింది అని ఇందుకు బ్లైటాక్స్ 3 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకుంటే వేరు కుళ్ళు తెగులును అదుపు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి త్రిపుర, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి గిరి బాబు మరియు రైతులు పాల్గొన్నారు.

### సాగునీటి సంఘాల ఎన్నికలో

# హైకోర్ట్ తీర్పు ప్రకారం అమలు చేయాలి

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్** సాగునీటి కమిటీల ఎన్నికల్లో రహస్య ఓటింగ్ కు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం




వత్సవాయి మండలం వేములనర్వ గ్రామానికి చెందిన మాజీ డిసిసి చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు రైతు కమతం రాములు హైకోర్టులో పిటిషన్ దాఖలు వేశారు. పిటిషన్ ను పరిశీలించిన న్యాయమూర్తి ధీరజు సింగ్ ఠాగూర్ ఏపీ రైతుల సాగునీటి వ్యవస్థ నిర్వహణ చట్టం ప్రకారం మేనేజింగ్ కమిటీల్లో లేదా స్లిప్పుల ద్వారా ఎన్నుకునే విధానాన్ని రద్దుచేసి రహస్య ఓటింగ్ సైతం అనుమతించేలా ప్రత్యేక ఏర్పాట్లు,నిబంధనలతో కూడిన పనులు చేయాలని ఆదేశించింది.కావున అవిధ0గా ఏపీ రైతుల సాగునీటి సంఘాల ఎన్నికలు రహస్య ఓటింగ్ హైకోర్టు తీర్పు ప్రకారం జరిగించాలని వైస్సార్సీపీ పార్టీ రైతుల ప్రక్షాన తరపున జగ్గయ్యపేట వైస్సార్సీపీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ పార్ట్ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పెంటీ శ్రీనివాసరావు %ూ% నాయకులు లాహెూరీ బద్దు నాయక్ ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్ దొంగల జానకిరామ్ బొల్లం కిరణ్ బైరాబోయిన బాబు తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### యాడికి మండల కేంద్రంలో పర్యటించిన....

# తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి

**త్వరలో యాడికి కాల్వకు నీళ్లు వదులుతాము ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి**

**యాడికి డిసెంబర్ 10 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. శివలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం పక్కన ఉన్న





తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇసుక సమస్య, అరటి రైతుల సమస్యలు తెలుపగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యాడికి కాలువకు నీళ్లు వదలాలని రైతులు అడుగగా త్వరలోనే వదులుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, పరిమి చరణ్, రవికుమార్ రెడ్డి, నాగ ముని రెడ్డి రాజశేఖర్ నాయుడు, తాంద్ర విక్రమ్, రామచంద్రారెడ్డి నరసింహ చౌదరి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులను

# సద్వినియోగం చేసుకోండి

**: పెడన తహసీల్దార్ కె.అనిల్ కుమార్**

**కృష్ణా బ్యూరో డిసెంబర్ 10సూర్య న్యూస్ :** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పెడన ఇంచార్జి తహసిల్దార్ కే.అనిల్ కుమార్ అన్నారు. పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని




మాట్లాడారు. రీ సర్వే లోపాలు, పేర్లు తప్పులు, అడంగల్ 1 బి వంటి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం బల్లిపర్రు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు గ్రామపంచాయతీలలో 11 మంది రైతులు భూ సమస్యలపై అర్జీలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి నరసింహారావు, డి ఎల్ డి ఓ పద్మావతి, మండల సర్వేయర్ దాసు, ఇన్చార్జి ఆర్ ఐ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ జోగి నాగ వరలక్ష్మి, గ్రామ రెవెన్యూ ఆఫీసర్ ప్రసాద్, ఆయా గ్రామాల వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సు కార్యక్రమం

**చిలమత్తూరు(రూరల్) డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని చాగలేరు పంచాయతీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమలో మండల అధికారులతో పాటు జనసేన పార్టీ నాయకులు మండల కన్వీనర్ చిన్నా




ప్రవీణ్ పాల్గొని ప్రజాసమస్యలు, భూవి వాదాలులకు సర్వే లకు అర్జీల రూపంలో రెవెన్యూ అధికారులకు అందజేయడం జరిగింది, ఈ రెవిన్యూ సదస్సు ద్వారా అర్జీ రూపంలో వచ్చినటువంటి భూ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలనీ, గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిష్కరించాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లా స్థలాలు ఇవ్వాలని మండల తహసీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న , మండల నాయకుడు ఆంజనేయులు,ఉపాధ్యక్షులు వెంకట శివ, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ మూర్తి, మనోహర్, వేంకటాద్రి, సంయుక్త కార్యదర్శి సోము,చాగలేరు వార్డు మెంబెర్స్ శంకరప్ప,లక్ష్మీనారాయణ,మోహన్, వినోద్, వినయ్,పండు,చౌడప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ అండ్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్

**కుడుపూడి సత్తిబాబు కి మార్గాని సత్కారం**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 10 సూర్య న్యూస్:** రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ అండ్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబును తన కార్యాలయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా,గౌడ శెట్టిబలిజ సంఘం ప్రధాన కార్యదర్శి



మార్గాని చంటిబాబు సత్కరించారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ సత్తిబాబు భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్ కొండేటి భీమారావు,బికడియాల గోపాలకృష్ణ, అత్తిలి రాజు, రేలంగి శేఖర్ తదితరులు సత్తిబాబు ను సత్కరించిన వారిలో ఉన్నారు.

### ఖజానా ద్వారా పెన్షన్ల ను పొందే వారు...

# జనవరి 1వ తేదీ తరువాత లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

**2025 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోగా సమర్పించాల్సి ఉంటుంది**

**ఎన్ ఐ సి వెబ్సైట్ "జీవన్ ప్రామాణ్" లో ఆన్లైన్ లో సమర్పించే వెసులుబాటు జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 10 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగము చేసి రిటైర్ అయిన ఫించనుదార్లు మరియు కుటుంబ ఫించనుదార్లు ప్రతి సంవత్సరం సమర్పించవలసిన తమ తమ లైఫ్ సర్టిఫికేట్ ( వార్షిక ధృవీకరణ ప్రమాణపత్రం ) ను జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 లోపు మాత్రమే విధిగా సమర్పించవలెనని తూ.గో.జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ ను జీవన్ ప్రమాణ ద్వారా ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించే వెసులుబాటు అందుబాటు లో ఉందని, ఆధార్ సంఖ్య ఆధారంగా బయో మెట్రిక్ గుర్తింపు రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఓ టీ పి తో కూడి లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలల్సి ఉంటుందన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి ట్రెజరీ కి వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. 2025 కి సంబంధించి లైఫ్ సర్టిఫికేట్ జనవరి 1 2025 తదుపరి మాత్రమే సమర్పించాలని, జనవరి 1, 2025 కి ముందు గా సమర్పించిన వాటిని పరిగణలోకి తీసుకోవడం జరగదఎన్నారై. ఈ విషయాన్నీ ప్రభుత్వ పెన్షన్ల దారులు గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఒక వేళ ముందుగా సమర్పించినప్పటికీ తిరిగి జనవరి 1 2025 తర్వాత మరోసారి ఫిబ్రవరి 28 లోగా విధిగా సమర్పించాలన్నారు . ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ ఫించనుదారులు అందరూ గమనించగలరని కోరితున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్స్ లిజనవరి 2025 1వ తేదీ నుండి ఫిబ్రవరి 2025, 28 తేదీ వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా సి ఎఫ్ ఎమ్ ఎస్ లో పెన్షన్ సొంత లాగిన్ ద్వారా లేదా "ఎన్ఐసి - జీవన్ ప్రామాణ్" ద్వారాలో సబ్మిట్ చేయాలన్నారు. పొరపాటున నవంబరు 2024, డిశంబరు 2024 నెలల్లో జీవిత ధృవీకరణ పత్రం ఇచ్చిన యెడల పరిగణలోనికి తీసుకొవడం జరగదన్నారు. ఇలా ముందుగా లైఫ్ సర్టిఫికెట్ ఇచ్చినవారు మరల జనవరి-2025 లేదా ఫిబ్రవరి-2025 లో ఇవ్వవలసి



ఉంటుందన్నారు. ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని యెడల, ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యని యెడల ఏప్రిల్ నుండి పెన్షన్ నిలుపుదల అవుతుందన్నారు ఈవిషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పదవీ విరమణ, ఫ్యామిలీ పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లు ముఖ్యంగా గ్రహించాలి. పెన్షనర్ రాష్ట్రంలో ఏప్రాంతంలో నైనా ఉన్నప్పటికీ తనకు దగ్గర్లో నున్న సబ్ ట్రెజరీ ఆఫీసులో జనవరి ఒకటో తేదీ తదుపరి లైఫ్ సర్టిఫికెట్ నేరుగా సమర్పించే చేసే వెసులుబాటు ఉన్నది.తను పెన్షన్ తీసుకొనే సబ్-ట్రెజరీ ఆఫీసుకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్ అందచేయాలనే నియమం లేదని గ్రహించాలన్నారు. అలాగే పెన్షనర్ కు ఆండ్రాయిడ్ ఫోన్ గాని ఉన్న ఎడల దానిలో %చీ×జ% జీవన్ ప్రమాణ యాప్ అలాగే ఆధార్ ఫేస్ రికగ్నైజర్ యాప్ లను ఇన్స్టాల్ చేసుకుని ఇంటి వద్దనే లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయవచ్చునని తెలిపారు.

### కోలమూరు హైవే వంతెన అనుమానంతో

# తనిఖీ చేయగా 10 కేజీల గంజాయి

**గంజాయి పై ఉక్కుపాదం మోపిన పోలీసులు**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 10.సూర్య న్యూస్:-** తూర్పుగోదావరి జిల్లా ఉన్నంతధికారుల ఆదేశాల మేరకు డిస్టిక్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్





ఆధ్వర్యంలో కోలమూరు హైవే వంతెన దిగువన ఈరోజు పోలీసులు రూట్ వాచ్ చేస్తుండగా %ూ్రా 37 ుదీ% 6015 నెంబరు గల ఆటోను అనుమానంతో తనిఖీ చేయగా 10 కేజీల గంజాయిని గుర్తించారు. నిందితులు తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుండగా చాక చక్యం గా పోలీసులు వ్యవహరించారు. తక్షణమే ఆటోలో ఉన్న ఇద్దరు ముద్దాయిలను సింగిడి రామ్ మణికంఠ వంశి వయసు 22 సంవత్సరాలు మండ పేట పెండెం వేణు అమ్మపాలెం, రావికంపాడు, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లాగా గుర్తించారు. అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ప్రొహబిషన్ ఎక్స్చేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఇలాంటి చర్యలు చేపట్టిన వారికి కఠిన చర్యలు తప్పవని వారిపై ఎప్పుడు మా నిఘా ఉంటుందని ఈ సందర్భంగా ప్రొహబిషన్ ఎక్స్చేంజ్ సీఐ తెలియజేశారు.

### సీపీఎస్ రద్దు కొరకు ఎంప్లాయిస్...

# అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా

**తాళ్ళపూడి డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ సి పి.ఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద పెన్షన్ సాధన సభ పేరుతో సభను నిర్వహించడం జరిగింది ఈ సభకు తాళ్లపూడి నుండి మరియు తూర్పు






గోదావరి జిల్లా నుండి 50 మంది పాల్గొన్నారు. అధ్యక్షుడు జోడాల వెంకట్ మాట్లాడుతూ మా ప్రధానమైన డిమాండ్స్ ఇవే అంటు 1) గత ప్రభుత్వం దుర్మార్గంగా సిపిఎస్ ఉద్యోగులపై అక్రమంగా మోపిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి 2) 2004 ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగంలో జాయిన్ అయిన వారికి సెంట్రల్ గవర్నమెంట్ మేము 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి 3)సెంట్రల్ గవర్నమెంట్ గెజిట్ 178 ప్రకారం, ఫ్యామిలీ పెన్షన్ మంజూరులో చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగి యొక్క వాటా వాటాను చెల్లించాల్లి 4). సెంట్రల్ మెమో 41 ప్రకారం, ప్రభుత్వం వాటా ను 14 శాతానికి పెంచాలి 5) ఉద్యోగి యొక్క ప్రాన్ ఖాతాకు ప్రభుత్వం జమ చేయాల్సిన సొమ్మును జతచేసి నెల నెల సక్రమంగా పంపేలా ఏర్పాట్లు చేయాలి 6.) కేరళ రాష్ట్రంలో మాదిరిగా సిపిఎస్ ఉద్యోగులకు పిఎఫ్ అకౌంట్లను ఓపెన్ చేయాలి అని వృద్ధులకు సామాజిక పెన్షన్ లో భాగంగా 4000 రూపాయలు అందిస్తున్న ప్రభుత్వం నలభై ఏళ్లు పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం 400 రూపాయలు పెన్షన్ ఇవ్వడం ఎంతవరకు న్యాయం? ఒకసారి ఆలోచించుకోవాలి ఒక్క రోజు నుండి ఐదు సంవత్సరాలు కాలం ప్రజాప్రతినిధులుగా ఉన్న వారికి జీవితాంతం పెన్షన్ అందిస్తున్న ఈ ప్రభుత్వం ముప్పై సంవత్సరాలు పైగా ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగులకు మాత్రం పెన్షన్ ఇవ్వడంలో మీన మేషాలు లెక్కిస్తూ ప్రభుత్వానికి భారం అయినట్లు అసత్య ప్రచారాలు చేయడం అనేది బాధాకరం అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్ రద్దు చేస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత జిపిఎస్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగులను పెనం పై నుండి పొయ్యిలో పడేలా చేశారు. సిపిఎస్ రద్దు చేయలేదు సరి కదా ప్రభుత్వ ఉద్యోగులు నెలనెల పెన్షన్ కోసం దాచుకుంటున్న సొమ్మును కూడా సక్రమంగా వారి ఖాతాల్లో జమ చేయకుండా పెన్షన్ పెరుగుదలను పూర్తిగా నిలిపివేసి అత్యంత దిగజారుడు తీరుతో వ్యవహరించారు సిపిఎస్ ఉద్యోగుల పట్ల వీరు అవలంబిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా శాంతియుతంగా చేస్తున్న పోరాటాలును నిర్దాక్షణ్యంగా అణిచివేస్తూ కేసులను నమోదు చేశారు ఆ పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉమ్మడిగా సిపిఎస్ ఉద్యోగులను ఆదుకుంటాం, వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని వారితో చర్చిస్తామని చెప్పి మెరుగైన పెన్షన్ విధానాన్ని అందిస్తామని అధికారంలోకి రావడం జరిగింది ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వానికి హనీమూన్ టైం అయిపోయిందని ఇకపై ప్రజల కోసం పనిచేయాలని ఇటీవల చెప్పడం జరిగింది అందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిన సమయం కూడా ఆసన్నమైంది కాబట్టి సిపిఎస్ ఉద్యోగులతో తక్షణమే చర్చిలను జరిపి మాకు ఆమోదయోగ్యమైన పరిష్కారం చేయాల్సిందిగా కోరుతున్నాం గత ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే అసెంబ్లీ సమావేశాల్లో సిపిఎస్ రద్దు చేయబోతున్నాము అని చెప్పి మొదటి సంవత్సరం స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో కూడా సిపిఎస్ రద్దు చేస్తున్నామని చెప్పి చివరికి సిపిఎస్ ఉద్యోగులకు మొండిచేయి చూపించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జూలైలో ఒకసారి, నవంబర్ లో మరో సరి అసెంబ్లీ సమావేశాల్లోనే సిపిఎస్ ఉద్యోగులపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని చెప్పడం జరిగింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలపై ప్రకటనలు మాత్రమే చేస్తున్నారు తప్ప ఆచరణలోకి వచ్చేసరికి శూన్యమైన చర్యలు మాత్రమే కనిపిస్తుంది కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం వలె కాకుండా చిత్తశుద్ధితో ఉద్యోగుల పట్ల సానుకూలంగా వ్యవహరించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతున్నాం అంటు ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు జంగం లక్ష్మీ పతి, రాము, రమాదేవి ,ప్రకాష్, శ్రీనివాస్, విజయ ,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గుడివాడ దుర్గా భవాని పాల్గొన్నారు .

# జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో విజిబుల్ పోలీసింగ్

**...వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు**

**అనంతపురం :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. జాతీయ/ రాష్ట్రీయ/జిల్లా రహదారులు మరియు జిల్లా కేంద్రం, మున్సిపల్ పట్టణాలు, మండల కేంద్రాలలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ... ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మీపై మీ కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకుని రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

### బోడవారి పల్లి ప్రాథమిక పాఠశాలను

# పరిశీలించిన తహశీల్దార్ వై నాగరాజు

**దాతల సహకారంతో పాఠశాల ఆవరణంలోని గుంతలను మట్టితో నింపిన వైనం**

**కృతజ్ఞతలు తెలియజేసిన ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు**

**దుత్తలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్** దుత్తలూరు మండలం బోడవారిపల్లి ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి





ప్రాథమిక పాఠశాల గత కొద్దిరోజులుగా శిథిలావస్థలో ఉన్న నేపథ్యంలో, ఈ మధ్య పడినటువంటి తీవ్ర వర్షాలు కారణంగా పాఠశాలలోని గదులు, మరియు ఆరుబయట నీరు చేరడంతో విద్యార్థులు స్కూల్లో చదువుకొనటానికి ఇబ్బందికరంగా ఉండడంతో ఆరుబయట రేకుల షెడ్డు కింద విద్యాభ్యాసం నేర్చుకున్నటువంటి దాఖలాలు ఉన్నాయి. అయితే ఈ క్రమంలో బుధవారం స్థానిక తహశీల్దార్ వై నాగరాజు శిది : లావస్థలో ఉన్న పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో పాఠశాల ఆవరణంలో ఉన్నటువంటి గుంతలలో మట్టిని నింపి ప్రస్తుతం విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించారు. ఈ మేరకు పాఠశాల మరమ్మత్తులకు కృషి చేసిన తహశీల్దార్ కు, దాతలకు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### అనంతపురం జిల్లా,నియోజకవర్గ ప్రజా మానవ హక్కుల

# నూతన కమిటీ ఎన్నిక


**యాడికి డిసెంబర్ 10 సూర్య న్యూస్ :** తాడిపత్రి నియోజకవర్గ ప్రజా మానవ హక్కుల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత



కళా పరిషత్ లో అంతర్జాతీయ ప్రజా మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మానవులకు ఉన్న హక్కుల బాధ్యతల గురించి తెలుసుకోవాలని, తప్పుని ప్రశ్నించే గుణాన్ని కూడా అలవర్చుకోవాలని తెలియజేశారు, కొత్తగా ఎన్నికైన జిల్లా తాలూకా సభ్యులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ప్రజా మానవ హక్కుల కమిటీ లీగల్ సెల్ నేషనల్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, లీగల్ సెల్ రాష్ట్ర ప్రెసిడెంట్ పద్మజ, కర్ణాటక రాష్ట్ర హానర్బుల్ ప్రెసిడెంట్ వెంకటాచల్లయ్య , పీహెచ్ ఆర్ సి నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర మరియు తాడపత్రి లేబర్ వింగ్ చైర్మన్ పి సుధాకర్ ఆధ్వర్యంలో నూతన జిల్లా ప్రజా మానవ హక్కుల కమిటీ ప్రెసిడెంట్ విశ్వనాథ్, వైస్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, సెక్రెటరీగా గుండా నారాయణ స్వామి, జాయింట్ సెక్రటరీగా కుండా లక్ష్మీనారాయణను ఎన్నుకున్నారు. అదేవిదంగా తాడిపత్రి నియోజకవర్గ మానవ హక్కుల కమిషన్ ప్రెసిడెంట్ గా పులిచెర్ల రుక్మాంగద మహారాజ్, వైస్ ప్రెసిడెంట్ మార్కే చంద్రమౌళి, సెక్రెటరీగా చింతా తిరుమలేశుని ఎన్నుకున్నట్లు తెలిపారు.

# తిరుమలగిరిలో పవిత్రోత్సవాలు

**జగ్గయ్యపేట డిసెంబర్10 సూర్యన్యూస్ :** మండల పరిధిలో ని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో మంగళవారం నుండి



పవిత్రోత్సవాలు ప్రారంభమయాయి. పవిత్రోత్సవాల మొదటి రోజున ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు వారిచే విశ్వక్సేన పూజ,రక్షాబంధనం వాస్తు పూజ పుణ్యాహం నిర్వహించారు.అనంతరం మృత్యుంగ్రహణం,వాస్తు హెూమం అంకురారోపణ జరిగినట్లుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలియజేసారు.

### వరి రైతులు తీసుకోవలసిన

# సూచనలు జాగ్రత్తలు

**అల్పపీడనం కారణంగా అధిక వర్షాలు**

**రుద్రవరం డిసెంబర్ 10 సూర్య న్యూస్** మండల వ్యవసాయ అధికారి బీ వి.నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రుద్రవరం , ఆర్ నాగులవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడుతూ రాబోవు రోజుల్లో 11, 12 తేదీలలో అల్పపీడనం వలన వర్షాలు కురుస్తాయి అని తెలిపారు. అందుకు అనుగుణంగా కోతకు సిద్ధంగా ఉన్నటువంటి వరి కోతలను నిలిపివేయాలని తెలిపారు. ఇదివరకే




కోసిన ధాన్యాన్ని టార్పాలిన్స్ తో కప్పుకుని ధాన్యాన్ని కాపాడుకోవాలని , అదేవిధంగా కళ్ళల్లో ఆరబోసిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని తెలిపారు. వర్షానికి తడిచిన ధాన్యాన్ని రంగు మరియు చెడు వాసన రాకుండా ఉండడం కోసము ఒక కింటా ధాన్యానికి ఒక కేజీ ఉప్పును చల్లుకోవడం వలన గింజ మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించుకోవచ్చును. అదేవిధంగా రబీ పంటలో సాగు చేసిన వివిధ రకాల పంటలను ప్రతి రైతు రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పంటల బీమా చేసుకోవాల్సిన రైతులు వరికి ఈనెల 31, మిగతా పంటలైన జొన్న వేరుశనగ డిసెంబరు 15 చివరి తేదీగా నిర్ణయించడం జరిగింది. కావున రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది నాగపనింద్ర కుమార్ లాలూ గోపి రైతులు పాల్గొన్నారు.

### పేట సమస్యలపై సీఎం చంద్రబాబుకు

# ప్రత్తిపాటి వినతి

**చిలకలూరిపేట డిసెంబర్ 10సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సచివాలయంలోనే సీఎంను కలసి నియోజకవర్గ అభివృద్ధితో పాటు పలు అంశాలపై చర్చించారు. చిలకలూరిపేట నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు గురించి పలు వినతిపత్రాలు అందజేశారు. పెండింగ్



సమస్యల్లో ప్రాధాన్యంగా చేపట్టాల్సిన పనుల గురించి విన్నవించారు. ముఖ్యంగా చిలకలూరిపేట వంద పడకల ఆస్పత్రికి అవసరమైన సిబ్బంది, పరికరాల ఏర్పాటు, అత్యాధునిక వసతులకు నిధులు మంజూరు చేసి సహకారం అందించాలని కోరారు. ఆటోనగర్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. పేదల వైద్య చికిత్స కోసం సీఎం సహాయ నిధి నుంచి ఉదారంగా సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్తిపాటి వినతిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరితగతిన మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి తాను విజ్ఞప్తి చేసిన అన్ని అంశాలపై ముఖ్యమంత్రి చద్రబాబు చాలా సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# భాస్వరం ఎరువులు దుక్కిలో వాడాలి

**వ్యవసాయ అధికారి సిహెచ్ఎస్ లక్ష్మి**

**కొడవలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్** భాస్వరం ఎరువులను కేవలం దుక్కి లో మాత్రమే ఉపయోగించాలని కొడవలూరు అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ఎస్ లక్ష్మి చెప్పారు. ఆమె మంగళవారం నాడు మండలంలోని కొత్త వంగళ్ళు ,యాల్లయపాలెం గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భాస్వరం ఎరువులు పైపాటు గా ఎక్కువ మొత్తంలో వేయడం వలన సూక్ష్మ పోషక లోపాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు. రైతులందరూ ఖచ్చితంగా వేసిన ప్రతి ఒక్క సెంటు భూమిని కూడా పంట నమోదు చేసుకోవాభాస్వరం ఎరువులు దుక్కి లో వాడాలి వ్యవసాయ అధికారి సిహెచ్ఎస్ లక్ష్మి కొడవలూరు డిసెంబర్ 10 సూర్య న్యూస్ల భాస్వరం ఎరువులను కేవలం దుక్కి లో మాత్రమే ఉపయోగించాలని కొడవలూరు అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ఎస్ లక్ష్మి చెప్పారు. ఆమె మంగళవారం నాడు మండలంలోని కొత్త వంగళ్ళు ,యాల్లయపాలెం గ్రామాల్లో




నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భాస్వరం ఎరువులు పైపాటు గా ఎక్కువ మొత్తంలో వేయడం వలన సూక్ష్మ పోషక లోపాలు వచ్చే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు. రైతులందరూ ఖచ్చితంగా వేసిన ప్రతి ఒక్క సెంటు భూమిని కూడా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. సాగు చేసే కౌలు దారులు అందరూ పంట బీమా ఎకరానికి 160 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఈ అవకాశం డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సిహెచ్ .వంశీకృష్ణ ,జి. ఉమా మహేష్ పాల్గొన్నారు.ని సూచించారు. సాగు చేసే కౌలు దారులు అందరూ పంట బీమా ఎకరానికి 160 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఈ అవకాశం డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సిహెచ్ .వంశీకృష్ణ ,జి. ఉమా మహేష్ పాల్గొన్నారు.